RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 21.09.2024 | సంపుటి : 11 సంచిక : 72 | పేజీలు : 12 వెల: రూ. 4/-


తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

సింగరేణి కార్మికులకు తీపికబురు

# దసరా బోనస్‌గా.. రూ.796 కోట్లు



## ఒక్కొక్కరికి రూ.లక్షా 90వేలు అందనున్న మొత్తం

- తొలిసారిగా ఒప్పంద కార్మికులకూ రూ.5 వేలు
- వివరాలు వెల్లడించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్(జనంసాక్షి):** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడా లని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందు కోసం రూ. 796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామ న్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పం చడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023-24 ఏడాదిలో సింగరేణికి రూ. 4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ. 796 కోట్లు బోనస్‌గా ప్రకటి స్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ. 1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతా 2లో..





# హైడ్రాకు ఫుల్‌పవర్స్

## పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలింపు

- సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలింపు
- అవసరమైన సిబ్బంది కోసం ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్
- ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ
- పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎల్‌కు కూడా వర్తింపు
- వైద్యకళాశాలల్లో 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్
- తెలంగాణ కేబినెట్ భేటిలో పలు కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి,కోమటిరెడ్డి,ఉత్తమ్

**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివా సరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవ సరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యు టేషన్‌పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నా యి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీ నం. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్

మిగతా 2లో..

### ఓటుకు నోటు కేసులో

# రేవంత్‌కు భారీ ఊరట

## ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు

కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చెయ్యొద్దు • ఏసీబీకి సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచా రణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన



ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశా లతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానిం చింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీ శ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకో చేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని

మిగతా 2లో..

# నీటిని భారీగా నిల్వ చేయడం వల్లే కాళేశ్వరంలో సమస్య

## ఆనకట్టల రీసెర్చ్ ఒకవైపు కొనసాగుతుండగానే మరొకవైపు నిర్మాణం జరగడమూ కారణం

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు రీసెర్చ్ ఇంజినీర్ల వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఆనకట్టల రీసెర్చ్ ఒకవైపు కొనసాగుతుండగానే మరొకవైపు నిర్మాణం కూడా జరిగిందని ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబొరేటరీ ఇంజినీర్లు తెలిపారు. శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబొరేటరీ అధికారులు, ఇంజినీర్లు హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మూడు బ్యారేజీల నిర్మాణానికి ముందు మోడల్ స్టడీస్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్యలో, తర్వాత కూడా మోడల్స్ నిర్వహించినట్లు రీసెర్చ్ ఇంజినీర్లు చెప్పారు. మోడల్ స్టడీస్ పూర్తికాకముందే నిర్మాణం చేపట్టారని, నీటిని భారీగా నిల్వ చేయడం కారణంగానే మేడిగడ్డతో పాటు ఇతర ఆనకట్టల్లో సమస్యలు



మిగతా 7లో..

### కౌలు రైతుల బాధ

# పట్టని ప్రభుత్వం

## వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు

బీఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తా మంటూ ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న హామీ ఒట్టిదేనని తేలిపో యిందని బిఆర్ఎస్ ఆరోప స్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు

మిగతా 2లో..



# కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

నిండుకుండలా మల్లన్న సాగర్: హరీశ్

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లే దని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూ స్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆ యన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం

### నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం

# తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట

**హైదరాబాద్,సెప్టెంబర్20(జనంసాక్షి):** నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయిం చిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర

మిగతా 2లో..

# కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదట..

## ప్రధాని మోదీ ఆరోపణ

**ముంబయి(జనంసాక్షి):** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపో వడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శిం చారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరు గుతోం దని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడు తూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు. అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలం గాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..



# లోయలో పడిన బస్సు..

## ముగ్గురు జవాన్లు మృతి

**శ్రీనగర్(జనంసాక్షి):** సరిహద్దు భద్రతా దళం బలగాలు ప్రయా ణిస్తున్న ఓ బస్సు లోయలో పడిన ఘటనలో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. సుమారు మరో 30 మంది గాయపడగా అందులో ఆరు గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జమ్ముకశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. భద్రతా విధుల్లో భాగంగా బీఎస్ఎఫ్‌కు చెందిన ఏడు బస్సుల కాన్వాయ్ బయలుదేరింది. ఈ క్రమంలో బ్రెల్ గ్రామం వద్ద ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపో యింది. సమాచారం అందిన వెంటనే స్థానికు లు, సాయుధ బలగాలు అక్కడకు చేరుకొని సహాయ కార్యక్రమాలు చేపట్టాయి. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయి నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.



# తిరుపతి లడ్డూపై ముదురుతున్న వివాదం

కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు • ఆగ్రహం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం • టిటిడి ఈవో శ్యామలరావు వివరణ

ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం • కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు: మాజీ సిఎం జగన్



**తిరుమల(జనంసాక్షి):** తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్ర మంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివ రిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. నేను చాలా మంది ముఖ్య మంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీ వారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశా డు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీ శారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏమీ తెలియని ఎ1, ఎ2 నా పాలన గురించి మాట్లా డుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ. 320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచిం చవద్దా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పం దించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై

మిగతా 2లో..

## తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట

ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధరిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా.. మళ్లీ కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ వాదనతో విద్యార్థుల తరఫు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడేళ్లు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికతను దూరం చేయకూడదని వాదించారు. మెరిట్స్‌లోకి వెళ్లేంత సమయం ఇప్పుడు లేదని.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పాలని సీజేఐ సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా కౌన్సెలింగ్‌కు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణకు ప్రతివాదులందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజె క్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వ రం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు..

## కౌలు రైతుల బాధ పట్టని ప్రభుత్వం

ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.సొంత మనుషులకు అమృత్ టెండర్లుఅమృత్ టెండర్ల అంశంలో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహల్‌లాల్ కట్టర్,. టోచన్ సాహూలకు కేటీఆర్ లేఖ రాశారు.



# హైడ్రాకు ఫుల్‌పవర్స్

సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ.పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎల్‌కు కూడా వర్తింపు. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్.ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం.ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు.

హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్ధాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు.. వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది' అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్దాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

## ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు భారీ ఊరట

రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది..

## స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీదీ కీలక భూమిక

హైదరాబాద్(జనంసాక్షి):తొలి,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియా డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. నైజాం వ్యతిరేక పోరులో ఓ వైపు పాల్గొంటూనే, మరో వైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం, క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ బాపూజీ భాగస్వామి అయ్యారని ముఖ్యమంత్రి తెలిపారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైకోర్టు విచారణ

– సోమవారానికి వాయిదా

హైదరాబాద్(జనంసాక్షి):

దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవెన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

## సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

హైదరాబాద్,సెప్టెంబర్20(జనంసాక్షి):

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.



## తిరుపతి లడ్డూపై ముదురుతున్న వివాదం

పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.

**ఇది క్షమించరాని నేరం..సిబిఐ విచారణ జరగాలి**

**– కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. 'ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు:మాజీ సిఎం జగన్ ఆగ్రహం తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్టీ÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ÷ల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు

# దసరా బోనస్‌గా రూ.796 కోట్లు



ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు.ఇదిలావుంటే రద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఏ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్క్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

విస్తరణే లక్ష్యంగా...


సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1×800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1×800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘా ల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్(జనంసాక్షి):

తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
ఫోన్ నం.08743-232428
ఆర్.సి నం.ఇ1/506/2024 ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన దీ.20.09.2024
ఈ దేవస్థానంనకు చెందిన వివిధ పనులు చేయుటకుగాను మరియు దేవస్థానంనకు అవసరమైన క్యాలెండర్లు మరియు నోట్‌బుక్స్ ముద్రించి సరఫరా చేయుటకుగాను రిజిస్టర్డ్ సంస్థల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది.23.09.2024 ఉదయం గం॥11:00ల నుండి, టెండరు దాఖలుచేయు చివరి తేది.07.10.24 ఉదయం గం॥11:00 వరకు, టెక్నికల్ బిడ్ అదేరోజు ఉదయం గం॥11:30ని॥, ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది.07.10.2024 మధ్యాహ్నం గం॥12:00లకు.
ఇతర వివరములు https://tender.telangana.gov.in నందు చూడగలరు.
సం/- ఎల్. రమాదేవి
కార్యనిర్వహణాధికారి
DIPR No.4358-PP/CL/ADVT/1/2024-25


# మంచిర్యాలలో వందేమాతరం ఆపండి!



(మంచిర్యాల / జనంసాక్షి)

వందేభారత్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని స్టేషన్ మాస్టర్ వినతి పత్రం ఇచ్చారు. వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ మాస్టర్‌కు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అధ్యర్యం లో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎమ్మెఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎ.లాల్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నుంచి నాగపూర్ నడిచే వందే భారత్ రైలును మంచిర్యాల హాల్టింగ్ ఇవ్వటం ద్వారా మంచిర్యాల చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలకు, కోల్ బెల్ట్ ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. అంతేకాదు మంచిర్యాల రైల్వే స్టేషన్ ఏ గ్రేడ్ లో ఉందని, అయినప్పటికీ ఇక్కడ ప్రధాన రైలు నిలుపక పోవటంతో వ్యాపారస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మంచిర్యాల ప్రాంత ప్రజలను దృష్టి లోపెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా ఎంపీ చొరువ చూపి వందే భారత్ రైల్ ను మంచిర్యాల స్టేషన్ లో ఆపే విధంగా చొరవ చూపించాలని, లేని పక్షంలో ప్రజలందరినీ ఏకంచేసి రైల్ గు ఆపేవిధంగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.మల్లయ్య. మేకల రామన్న,ఎం . జ్యోతి.అరుణ, సురేందర్ తదితరులు పాల్గొనారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీకి ట్రస్మా మద్దతు




**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** రానున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలువనున్న ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మా నాయకులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వారు ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న యాదగిరి శేఖర్ రావు మాట్లాడారు. ప్రైవేట్ రంగాల సమస్యలు ప్రస్తావించే వారు ఇప్పటివరకు శాసనమండలిలో లేరన్నారు. తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే ప్రైవేట్ రంగంలో ఉన్న సమస్యలను ప్రస్తావించే అవకాశం చేకూరుతుందని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ట్రస్మా మండల అధ్యక్షుడు పుప్పాల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి విద్యాలత, జిల్లా సలహాదారు బండపాటి మనోహర్, మండల ఉపాధ్యక్షుడు సాంకేత్, మండల సలహా సభ్యులు మధిర శ్రీనివాస్, శ్రీనివాస్, గడపాలే సుభాష్ లతోపాటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం జక్కుల మహేందర్, ఆకుల విష్ణు, సాబు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఆన్‌లైన్ షాపింగ్ మాల్‌లో ఘరానా మోసం

- టీ షర్ట్స్ బుక్ చేస్తే ఖాళీగా పంపిన వైనం





**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** అమెజాన్ ఆన్లైన్ షాపింగ్ లో 548 రూపాయల విలువ చేసే టీ షర్టు బుక్ చేస్తే విచిత్రంగా వట్టకి ప్లాస్టర్ వేసి డెలివరీ చేసిన ఘటన ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు రహమాన్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం 548 రూపాయల విలువ చేసే టీ షర్ట్ బుక్ చేయగా వాటికి బదులుగా కాలి వట్టకి స్టిక్కర్లు వేసి డెలివరీ చేసినట్లుగా బాధితుడు తెలిపాడు.తను బుక్ చేసిన టీషర్టు ఇంత చిన్న పరిమాణంలో రావడంతో కంగుతిని ప్యాక్ ఓపెన్ చేయకుండానే అమెజాన్ అప్ లో ఐటమ్ రిటర్న్ పెట్టగా కొరియర్ బాయ్ రావడంతో అతని ముందే ప్యాకింగ్ ఓపెన్ చేయడంతో అందులో కేవలం స్టిక్కర్ బొమ్మ వచ్చిందని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో నమ్మకంగా ఉన్న అమెజాన్ ఆన్ లైన్ షాపింగ్ మాల్‌లోనూ ఇలాంటి ఘరానా మోసాలు తలెత్తడంతో విస్మయానికి గురయ్యామని అన్నారు.ఎంతో మంది వినియోగదారులను మోసం చేస్తున్న ఇలాంటి ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలపై తాను వినియోగదారుల ఫోరంలో కేసు వేయనునట్లు ఆయన తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- జోరు వానలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటన



**పాలకుర్తి సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరపుల, కొడకండ్ల, పాలకుర్తి, మండలాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పాలకుర్తి మండల కేంద్రం శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడారు, అధికారం ఉన్న లేకున్నా పాలకుర్తి నియోజకవర్గం లోని కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఎవరు కూడా అధైర్యపడవద్దని కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటానని అన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు, కష్టకాలంలో పార్టీని నమ్మి ఉన్నోడే మనోడు అని అన్నారు, అటువంటి నికార్సైన నాయకులు కార్యకర్తలను కాపాడుకుంటానన్నారు, నాయకులు కార్యకర్తలు సమన్వయం తో పని చేయాలన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు, పార్టీకి ద్రోహం చేసిన వారిని ఇన్ని రోజులు ఉరుకున్న కానీ, ఇక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు, కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా నిద్ర నుండి మేలుకోవాలని హితవు పలికారు, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు నమోదు చేస్తుందని, కేసులకు భయపడేది లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కాటబత్తిని రమేష్, వీరమనేని తిమ్మారావు, వీరమనేని హనుమంతరావు, ఎడవెల్లి కృష్ణ, ఎడవెల్లి రమేష్, గాదపాక యాదగిరి, బెల్లి యుగంధర్, గజ్జి సంతోష్, చిలక మారి నాగేశ్వర్, బండి కిరణ్, బండి రాజు, చిలువేరి గణేష్, ఎండి రాజ్ మహమ్మద్, మామిండ్ల శోభన్, ముత్తోజు రాము, బండి మధు, కమ్మగాని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల అభివృద్ధికి కృషి చేస్తా

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** పట్టభద్రుల అభివృద్ధికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ,బార్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు, పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ అధ్యాపకుల పరిష్కారానికి ముందుంటానని తెలిపారు. ప్రత్యేకంగా భీమా సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పనకు, జీతభత్యాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఒక్కరు పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలని, విలువైన ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ తేదీ పొడిగింపు

- వచ్చే నెల 10వ తేదీ లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- సంస్థ కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం గడువు వచ్చే నెల అక్టోబర్ 10 వ తేదీ వరకు పెంచామని ఎంజేపి కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. వరుస సెలవుల కారణంగా విద్యార్థుల వినతి మేరకు గడువు పెంచామని ఆయన తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ ఇఎపిసెట్-2024ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్‌లైన్ https://mjptbcwreis.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినీలను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేయడంలో ఏమైనా సందేహాలుంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్సరంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అందులో 1.40 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం, 60 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం 187 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, సహకార అధికారి శైలజ, తూనికలు కొలతల అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో వాహనాల తనిఖీలు

- మావోయిస్టు సంస్థాపనా వారోత్సవాల దృశ్య ఏజెన్సీలో ఐ అలర్ట్...
- సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీ సంస్థాపన వారోత్సవాలు

**కొత్తగూడ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఏజెన్సీ మండలంలో స్థానిక సీఐ బాబురావు ఆధ్వర్యంలో ముమ్మర వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీలు.సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీ సంస్థాపనా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు భారత కమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు పార్టీ) కేంద్ర కమిటీ ఒక ప్రకటన తెలిపింది విధితమే...మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఎస్ పి ఆదేశాలతో గూడూరు సీఐ బాబురావు ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో కొత్తగూడ ఎస్ ఐ కుశకుమార్,గంగారం ఎస్ ఐ రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏజెన్సీలోని దళితులకు దళితబంధుపైనే కోటి ఆశలు

**గంగారం సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంగళవారం చింతకాని మండలంలో రెండో విడత దళిత బంధు మంజూరు అయిన లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందజేశారు వారికి గంగారం మండలం దళిత బందు లబ్ధిదారుల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ములుగు నియోజకవర్గ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు ఎంపీడీవోని కలిసి రెండో విడత దళిత బంధం పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే ధ్రువపత్రాలను ఇవ్వాలని ఇది పూర్తి గా ఏజెన్సీ మండలం కావడం ఇక్కడ నివసించే ఎస్సీలకు ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందకపోవడం పూర్తిగా దళిత బంధుపై మా ఆశలు ఉన్నాయని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దుర్గం నారాయణ, సాంబయ్య, మురళి, జనగం వెంకన్న, శోభన్, సమ్మయ్య, జాడి పాపయ్య, యాకయ్య, ఏకాంబరం, శ్రీనివాస్, నారాయణ, ప్రభాకర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు

## వీడియో కాల్‌లో విచారణ పేరిట
# రూ. 9 లక్షలకు స్కామర్ల స్కెచ్



**ముంబై, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. రోజుకో తరహా స్కామ్‌తో సైబర్ నేరగాళ్లు చెలరేగుతున్నారు. ముంబైకి చెందిన ఓ రైల్వే అధికారి (59)ని స్కామ్‌స్టర్లు ఏకంగా రూ. 9 లక్షలకు టోకరా వేశారు. బాధితుడు తన ఫోన్‌లో జీరో ప్రెస్ చేయగానే వీడియో కాల్ కనెక్ట్ అయింది. అవతలి వ్యక్తి తాను జడ్జినని చెబుతూ నయవంచనకు తెరతీశాడు. జీరో ప్రెస్ చేయకుంటే మీ మొబైల్ నెంబర్ బ్లాక్ అవుతుందని తన ఫోన్‌కు మెసేజ్ రావడంతో బాధితుడు జీరో ప్రెస్ చేయగానే నిందితుల సూచనలకు అనుగుణంగా వీడియో కాల్ కనెక్ట్ చేశారు. ఆపై తాను సీబీఐ అధికారినని ఓ వ్యక్తి పరిచయం చేసుకుని బాధితుడిపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదైందని నమ్మబలికాడు. ఇక బాధితుడిని ఎవరినీ సంప్రదించే అవకాశం ఇవ్వకుండా గంటల తరబడి వీడియో కాల్‌లో ఉండేలా స్కెచ్ వేశారు. ఆపై వీడియో కాల్‌లోనే స్కామర్లు ఫేక్ ఆన్‌లైన్ కోర్టు విచారణ చేపట్టారు. జడ్జిగా పరిచయం చేసుకున్న వ్యక్తి వీడియో కాల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. మనీల్యాండరింగ్ కేసును విచారించి క్లియర్ చేసేందుకు రూ. 9 లక్షలు తాము చెప్పిన ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయాలని బాధితుడిని బెదిరించారు. స్కామర్ల ఒత్తిడి, బెదిరింపులతో బాధితుడు తన ఖాతా నుంచి స్కామర్లకు రూ. 9 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆపై మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# 22న పట్టాభి రామాలయంలో సుదర్శన మహాయాగం

**రేగొండ,(గణపురం)సెప్టెంబర్20(జనం సాక్షి) :** ఈనెల 22న మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ సుదర్శన మహాయోగం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం మవుతుందని ఆలయ అర్చకులు గోవర్ధన దుర్వాసచార్యులు, వేద పండితులు, గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన శ్రీనివాసచార్యులు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పరాంకుశం శేషాచార్యులు, కృష్ణమాచార్యులు, పరాశరం వెంకట రత్నమాచార్యుల ఆధ్వర్యంలో సుదర్శన మహాయాగం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

# సింగరేణి కార్మికుల కష్టార్జితం వాటా



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

భారతదేశంలో ఎక్కడ కూడ లేనివిధంగా 2001 నుంచి సింగరేణి కార్మికులు సంస్థ లాభాల్లో వాటా బోనస్ పొందుతున్నారు. 2023- 24 ఆర్థిక సంవత్సరం లో 4,701 కోట్లు సింగరేణి కి లాభాలు రాగా ఇందులో 33 శాతం కార్మికులకు మొత్తం 736 కోట్లు పంచి ఇన్సెంటివ్ కింద చెల్లించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అప్పుడు కార్మికులకు మొదటి సారి 10 శాతం వాటా బోనస్ ఇవ్వడం ప్రారంభించారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, రోషయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లు వాటా బోనస్ ను ఎప్పటికి అప్పుడు పెంచుతూ, ఇస్తూ పోయారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడ మాజీ సీఎం కేసీఆర్ లాభాల వాటా ను పెంచుతూ పోయారు. 2022- 23 ఆర్థిక సంవత్సరం లో 32 శాతం ఇచ్చారు. శుక్రవారం2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 33 శాతం ప్రకటించారు. గత ఏడాది కన్నా సుమారు 20 వేల రూపాయలు బోనస్ ఎక్కువ వచ్చే




అవకాశం ఉంది. దసరా ముందు అక్టోబర్ 8 లోపు బోనస్ ఇచ్చే అవకాశం ఉంది.సింగరేణి సీఎండీ ఎన్. బలరాం,ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్,లతో చర్చించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలు 33 శాతం వాటా ఇన్సెంటివ్ ను ప్రకటించారు.

**కాంట్రాక్టు కార్మికులకు 6 వేలు**

సింగరేణిలో మొట్టమొదటి సారి సింగరేణి లాభాల్లో వాటా బోనస్ కాంట్రాక్టు కార్మికులకు లభించబోతున్నది.సింగరేణి చరిత్ర లో ఇది మొదటి సారి అవుతుంది. 6 వేల రూపాయలు కాంట్రాక్టు కార్మికులకు వాటా ఇన్సెంటివ్ ఇవ్వనున్నారు.

**వాటా బోనస్ చరిత్ర**

సింగరేణిలో అప్పట్లో పెద్ద సమ్మె జరుగుతున్నది. ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నది. నిర్మల్ కు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ఒక సభలో పాల్గొనడానికి వచ్చారు. ఆ సభలో సింగరేణి సమ్మె మీద మాట్లాడుతూ సంస్థకు నష్టాలు వస్తే కార్మికుల జీతాల్లో కోత విధిస్తాము, లాభాలు వస్తే పంచి పెడుతాం అన్నారు. ఆ సారి సింగరేణి కి లాభాలు వచ్చాయి, ఇచ్చిన మాట ప్రకారం వాటా పంచి ఇవ్వాలని అప్పటి ఏఐటీయూసీ జాతీయ అధ్యక్షుడు కేవెల్ మహేంద్ర సీఎం చంద్రబాబు పై ఒత్తిడి తెచ్చారు. సీఎం ఒకే అన్నారు. అలా మొదటి సారి సింగరేణి కార్మికులకు వాటా బోనస్ పది శాతం తో ఇవ్వడం ప్రారంభం అయ్యింది. ఎవరు అవునన్నా, కాదన్నా సింగరేణి కార్మికుల వాటా బోనస్ ఇవ్వడం మొదలు పెట్టిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కే చెందుతుంది.

జనంసాక్షి

**త్వరలో పిఎల్ఆర్ కూడా..**

ప్రతి సంవత్సరం మొత్తం కోల్ ఇండియా, సింగరేణి కార్మికులకు దీపావళి ముందు చెల్లించే పిఎల్ఆర్ (ప్రాఫిట్ లింక్డ్ రివాడ్) బోనస్ కూడ ప్రకటించే అవకాశం ఉంది. జాతీయ కార్మిక సంఘాలతో కోల్ ఇండియా చర్చల అనంతరం ఇది ఫైనల్ అవుతుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం లకు సంబంధం ఉండదు! తెలంగాణ సాధనలో ఫ్రంట్ లైన్ లో నిల్చుండి 42 రోజులు సమ్మె పోరాటం చేసి, కేంద్రం ను కదిలించిన సింగరేణి కార్మికులు సింగరేణి బిఐఎఫ్ఆర్ లోనికి వెళ్ళినప్పుడు కూడ సంస్థకు సిక్కు మార్క్ పడకుండా కాపాడుకున్నారు. అదే స్పిరిట్ తో పని చేస్తూ,సంస్థ టర్నోవర్ ను 30 వేల కోట్లు దాటించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లకు కలిపి సుమారు 7 వేల కోట్ల పై చిలుకు పన్నులు, డివిడెంట్లు సింగరేణి ఇస్తున్నది. డిఎంఎఫ్టి ఫండ్స్ కూడ వేల కోట్లు ఇచ్చి సంక్షేమం, అభివృద్ధి కి తోడ్పాటు ఇస్తున్నది.

**ఎమ్మెల్యేలు, ఎంపీలు బొగ్గు బ్లాకులు తెండి**

ప్రోటోకాల్ కోసం ఆరాట పడుడు కన్నా ముఖ్యం, సింగరేణి విస్తరణ ముఖ్యం! బొగ్గు బ్లాకుల కోసం కృషి చేయండి! బడ్జెట్ ఎట్లా పెట్టారు. కనీసం సింగరేణి కి రావాల్సిన 30 వేల కొట్ల దాకా బకాయిలు ఇప్పించండి! కొత్త బొగ్గు బ్లాకులు ఇప్పుడు ప్రధానమైన సమస్య, వాటి గురించి చూడండి! లేని పక్షం లో భవిష్యత్తు తరాలు మిమ్మల్ని క్షమించవు! సింగరేణి అనేది అటానమస్! దానిని కాపాడుకునే దిశన వెళ్లాల్సి ఉంది. సింగరేణి లో అభివృద్ధి, సంక్షేమం ను సమానంగా ముందుకు తీసుకుని వెళుతున్న సీఎండీ ఎన్. బలరాం లాంటి నిజాయితీ, చిత్తశుద్ధి గల అధికారి చేతులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది! జై సింగరేణి! జై జై సింగరేణి!

# లడ్డు రాజకీయాల దిశ ఏమిటి?





జంపన్న
మార్క్సిస్ట్ లెనినిస్ట్
రచయిత

**ఏపీ ముఖ్యమంత్రి తన వందరోజుల పరిపాలన సందర్భంగా అకస్మాత్తుగా తిరుపతి లడ్డులో పంది కొవ్వు, ఆవు కొవ్వు ,చేప నూనె, వెజిటేబుల్ నూనె ఉందని, దీనికి కారణం గత వైసీపీ ప్రభుత్వ అవినీతి కారణమంటూ ప్రకటించడం జరిగింది. దీనితో కేంద్ర మంత్రులు, హిందూ ప్రచారక సంస్థలు, ప్రతిపక్షాల లడ్డూ రాజకీయాలు ప్రారంభమైనవి.**



Tirupati Laddu Controversy : రివర్స్ టెండర్లలో అతి తక్కువ ధరకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ - అల్ఫా కంపెనీ చుట్టూనే అసలు వివాదం

హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర.. ఏ పార్టీ వారైనా వదలొద్దు!: ఏపీ సీఎంకు బండిసంజయ్ లేఖ

Prahalad Joshi: తిరుపతి లడ్డూ వ్యవహారంపై దర్యాప్తు జరగాలి.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు

Tirupati Prasadam: ఇది సనాతన ధర్మం పై జరిగిన కుట్ర! తిరుపతి లడ్డూ కల్తీపై రామ్ జన్మభూమి ప్రధాన పూజారి కీలక వ్యాఖ్యలు

ఇది చిన్న విషయం కాదు.. తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు

తిరుమల లడ్డూ వ్యవహారంపై స్పందించిన పవన్

లడ్డూ నెయ్యిలో కల్తీ వాస్తవమే:టీటీడీ ఈవో శ్యామలారావు

CM Chandrababu: తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలపై సీఎం చంద్రబాబు సీరియస్

శ్రీవారి లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యల్ని ఖండించిన వీహెచ్‌పీ

శ్రీవారి లడ్డూపై CBN ఉన్మాద రాజకీయం

వరద బీభత్సం కొనసాగి వరద రాజకీయాలు ఇంకా కొనసాగుతుండగానే లడ్డు తుఫాన్ ప్రారంభం కావడం వింతైన విషయమే. గత ఐదు సంవత్సరాల నుండి లడ్డులో కల్తీకి జరుగుతూ దైవానికి అపవిత్రత కొనసాగుతుందని ప్రకటించిన టీటీడీ మాజీ ప్రధాన అర్చకుడు అయిన రమణ దీక్షితులు బహిరంగంగా ప్రకటించకుండా మౌనంగా ఎందుకు ఉన్నట్టు? కేంద్ర మంత్రులు హిందూ ప్రచారక సంస్థలు హిందూ ధర్మంపై జరిగిన కుట్రగా అభివర్ణిస్తూ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మత సమస్యగా మార్చి వేస్తూ ప్రచారాన్ని ప్రారంభించినవి. దీనికి మద్దతు చేసే విధంగా మాజీ సిబిఐ డైరెక్టర్ నాగేశ్వరరావు 1857 నాటి సిపాయిల తిరుగు బాటుకు తక్షణ ప్రేరణ అయిన ఆవు కొవ్వు, పంది కొవ్వును ఉదంతాన్ని గుర్తు చేస్తూ హిందూ ప్రజల పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. ఏపీ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ దేశవ్యాప్తంగా ప్రజలు స్పందించాలి అంటూ పిలుపు ఇవ్వడం జరిగింది. హైకోర్టులో పిటిషన్ వేయడం సిబిఐ దర్యాప్తు జరపాలని డిమాండ్లు పెరగడం కంటిన్యూ అవుతున్నాయి.


**లడ్డూలో కల్తీ జరిగే అవకాశం ఉందా..? :** ఆవుల మందలకు పాడి గేదెలకు గడ్డి కరువైంది. పాలన కరువైంది. 40 ఏళ్ల క్రితం ఆవులు గేదెలు చాలా వరకు తగ్గిపోయినవి. 40 ఏళ్లలో పాల ఉత్పత్తుల వాడకం 50 రెట్లు ఎక్కువైంది. పాలిచ్చే జంతువులు తగ్గినప్పుడు పాల ఉత్పత్తుల వాడకం అతి తీవ్రమైతే పాలు పెరుగు వెన్న నెయ్యి ఎక్కడ నుండి వస్తున్నట్టు? అంటే పాలలో పెరుగులో నెయ్యిలో కృత్రిమమైన కెమికల్స్ కల్పితే తప్ప సాధ్యం కాదు. పాలు పెరుగు నెయ్యిలో కెమికల్స్ కలుపుతున్నారని అనేక ఆధారాలతో సహా మీడియాలో వివిధ సందర్భాల్లో వస్తున్నప్పటికీ దేశంలోని ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. పాలు పెరుగు నెయ్యిలో మాత్రమే కాదు ప్రజలు నిత్యం వాడే వంటనూనె కెమికల్స్ తో తయారవుతున్న విషయం అనేకమంది మీడియా పరంగా బహిర్గతం చేస్తున్నారు. పల్లి నూనె లేదా పొద్దుతిరుగుడు నూనె స్వయంగా గానుగ మిషన్ ద్వారా పొందితే సుమారు 500 రూపాయలు అయితే మార్కెట్లో కొంటె 125 రూపాయలకే ఎలా లభిస్తుంది అనేది అంతుబట్టని విషయం. వీటిలో కెమికల్స్ తో పాటుగా జంతువుల కొవ్వు కలుస్తుందని వివిధ నిపుణుల విమర్శలను కొట్టి పారేయలేం. ఆహార పదార్థాలలో వివిధ రసాయనాలు కలపడం ద్వారా శరీరంలో క్యాన్సర్ జబ్బులకు కారణమవుతున్నది.

ఆహార సరుకుల విషయంలో కల్తీ కానీ రంగం గాని వస్తువు గాని లేదు. సర్వం కల్తీ కొనసాగుతున్నప్పుడు అంతటా అవినీతి వ్యాపించినప్పుడు విద్యాలయాలు ఆస్పత్రులు దేవాలయాలు ఏ విధంగా మినహాయించ బడతాయి? అవినీతిపై నుండి కింది వరకు ఊడలు దిగి ఉన్నది. అమెరికన్ రబ్బర్ చెట్ల వలె సమాజమంతా వ్యాపించి ఉన్నది. దానికి ప్రధాన కారణం ఏ ఒక్క ప్రభుత్వమో కాకుండా అన్ని ప్రభుత్వాలు అవినీతిమయమేనని భారత రాజకీయ పార్టీల చరిత్ర నిరూపిస్తున్నది. సర్వం కల్తీమయం, అవినీతిమయమై నప్పుడు తిరుపతి లడ్డూలలో మాత్రమే కాదు దేశంలోని అన్ని దేవాలయాలలో లడ్డూలు కల్తీ కావడం ఆశ్చర్యం ఏమీ లేదు. నెయ్యి కేజీ ధర పట్టణాలలో 800 రూ , గ్రామాలలో 600 రూ వుంటే తిరుపతి లడ్డు తయారీలో 320 రూపాయలకు వస్తుందంటేనే విచిత్రమైన విషయం.

జనంసాక్షి

**మత రాజకీయమా? :** ప్రతి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ప్రభుత్వ అవినీతిపై తీవ్రమైన రాజకీయ యుద్ధాన్ని ప్రకటిస్తూ వారిని రాజకీయంగా దెబ్బతీసే కార్యక్రమం తప్ప తాము ఎన్నికల ముందు ప్రకటించిన వాగ్దానాలపై ఎలాంటి అమలు లేదు. వాటిని అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వము డైవర్షన్ రాజకీయాలకు కొనసాగిస్తున్నవి. అవినీతి ఆరోపణల విషయంలో చాలావరకు ప్రజలు సైతం అనుమానించే విషయాలే ఎక్కువ ఉన్నప్పటికీ రాజకీయ నాయకులను గాని అధికారులను కానీ శిక్షించిన దాఖలాలు తక్కువ. రాజకీయ నాయకుల మధ్య అవసరమైన సెటిల్మెంట్ చేసుకోవడం వీరికి సాధారణ విషయాలే అని ప్రజలు భావిస్తున్నారు. నెయ్యి కల్తీ చేయడం మూలంగానే హిందూ ధర్మం దెబ్బతిన్నదని మత రాజకీయాలు ప్రారంభించే వారు దేశములోని అన్ని దేవాలయాల్లోని లడ్డూలను , లడ్డూలను మాత్రమే కాదు ఇతర అవినీతి అక్రమ కార్యకలాపాలను బట్టబయలు చేయడం ద్వారా సమాజానికి చాలా ఉపయోగం. దేవాలయాలు మసీదులు చర్చిలు విద్యాలయాలు ఆస్పత్రులలో జరిగే అవినీతిని నిర్మూలించేందుకు హిందూ మత సంస్థలు పూనుకుంటే హర్షించదగిన విషయమే. అవి ఏమీ చేయకుండా దొరికిన అవకాశాన్ని మత రంగు పులిమి రాజకీయ ప్రయోజనాల కోసం మత విద్వేషాలు పెంచడం సమాజానికి మంచిది కాదు.

# రాజీలేని కార్మిక నేత పి.నర్సయ్య



సింగరేణిలో రాజీలేని నేతగా పుచ్చకాయల నర్సయ్యకు పేరున్నది. నర్సయ్యకు డౌన్ టు ఎర్త్ నేతగా పేరుండేది. కార్మికులతో ఎక్కడబడితే అక్కడ కూర్చుని, నిలబడి మాట్లాడే వాడు, నర్సయ్య, ఆయన ఒక సామాన్య సింగరేణి గుమస్తా ఉద్యోగం నుంచి కార్మిక నాయకుడిగా ఎదిగిన తీరును పరిశీలిస్తే ఆయన సామాన్య జీవితం అర్థం అవుతుంది. ట్రేడ్ యూనియన్ యాక్టివిటీలో ఆయన మరణం నుంచి నేటిదాకా ఆయన లాంటి నేత శ్రీరాంపూర్ ఏరియాకు రాలేదు! కార్మికులలో కలిసిపోయే నాయకుడుగా ఏ ట్రేడ్ యూనియన్‌లోనూ కనిపించడు!

ఒకప్పుడు 190 మస్టర్లు నిండని బదిలీ ఫిల్లర్ కార్మికులకు డిపెండెంట్ హక్కు ఉండేది కాదు. 1990లో ఎస్సా ర్పీబి1లో బదిలీ ఫిల్లర్ ఆలేటి పోశం గని ప్రమాదంలో చనిపోయాడు, ఆయన కుటుంబానికి డిపెండెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నర్సయ్య నేతృత్వంలో సమ్మె చేపట్టి, చివరికి హైకోర్టుకు వెళ్లి ఆ హక్కు సాధించాడు, అప్పటినుంచి బదిలీ ఫిల్లర్ లలో నర్సయ్య పట్ల గౌరవం పెరిగింది, ఏడాదిలో 190 మస్టర్లు నిండితేనే పర్మినెంట్ అనే నిబంధనతో సంబంధం లేకుండా ఇంక్రిమెంట్ అమలు చేయించాడు, 1985లో రిక్రూట్ అయిన కార్మికులకు క్వార్టర్ వసతి లేకపోవడంతో అధికారులను ఎదిరించి క్వార్టర్లు సాధించి పెట్టాడు! 1992లో ఆర్కే 7 గనిలో ఓ కార్మికుడు బొగ్గు పెళ్ల తీసుకుపోతుంటే సిఐఎస్ఎఫ్ జవాన్లు అతనిపై దాడి చేయగా కార్మికులతో కలసి ప్రతిదాడికి పూనుకున్నారు. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు, ఈ సంఘటనను ఇంకా ఎవరు మర్చి పోలేదు!కార్మికుల ఎన్నో ఆందోళనలకు నర్సయ్య మద్దతుగా నిలబడ్డారు. సర్పంచ్‌గా కూడ చెరగని ముద్ర వేశారు!నర్సయ్య 1987లో తాళ్లపల్లి సర్పంచ్ గా పనిచేశారు. అప్పుడున్న తాళ్లపల్లి, సింగపూర్, తీగల్పహాడ్ కలిపి తాళ్లపల్లి మేజర్ గ్రామ పంచాయతీగా ఉండేది ఇందులో ఊరు శ్రీరాంపూర్, అరుణ్ అక్క నగర్, సంఘ మల్లయ్య పల్లె, ప్రశాంత్ నగర్ ఏరియాలో సింగరేణి కార్మికులు అధికంగా ఉండేవారు ప్రవేటు స్థలాల్లో నివాసం ఉన్నందున వీరికి కంపెనీ నీళ్లు కరెంట్ ఇచ్చేది కాదు యజమాన్యంతో పోరాడి కంపెనీ నీళ్లు కరెంటు ఇప్పించి రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాడు! ఆయన పదవీకాలంలో పరిపాలన సౌలభ్యం కోసం తాళ్లపల్లిని మూడు పంచాయతీలుగా ఏర్పాటు చేయించారు. సింగరేణి క్లర్కుగా మొదలైన ఆయన కార్మికరంగం లోని జీవితం ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకున్నది!నర్సయ్య జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిది! నిర్మొహమాటంగా సింగరేణి యాజమాన్యం తప్పులను ఎత్తి చూపే వాడు! చాలా సూటి మనిషిగా నర్సయ్యకు పేరుండేది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మజ్జు గూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల నర్సయ్య కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) చేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు. సేవా దృక్పథం, పీడిత, తాడిత ప్రజల పట్ల ప్రేమ నర్సయ్య కు విద్యార్థి దశ నుండే ఉండేది. ప్రేమగల మనిషిగా ఆయనకు పేరున్నది.ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. బయట ఎన్నో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ, కార్మిక వర్గం మధ్యనే పని చేయాలని ఉద్దేశంతో 1978లో శ్రీరాంపూర్‌లో సింగరేణి క్లర్కుగా చేరారు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ దివంగత నేత వీటి అబ్రహం, నేతృత్వం లో ఏఐటియుసి లో చేరి చేవనందించారు డివిజన్ కమిటీ సభ్యునిగా, ఉపాధ్యక్షుడిగా, కార్యదర్శిగా, సెంట్రల్ కౌన్సిల్లో కూడా పనిచేశారు. సింగరేణి లోని గని కార్మికుల తలలో నాలికగా కొనసాగిన ఆయన మరణం ఏఐటీయూసికి కార్మికులకు నష్టం కలిగించింది.

జనంసాక్షి

సింగరేణిలో కామ్రేడ్ పుచ్చకాయల నర్సయ్య ప్రత్యేక వ్యక్తి శక్తి శతాబ్దంన్నర కాలం పాటు కార్మికులకు సేవలందించిన ఆయన 1994 సెప్టెంబర్ 21న సికాస చేతిలో హత్యకు గురయ్యాడు. శ్రీరాంపూర్‌లో ఉద్యోగ ప్రస్థానంలో మొదలైన నర్సయ్య జీవితం ప్రజా ప్రతినిధిగా సైతం కొనసాగింది.

సర్పంచ్‌గా కూడ ఆయన కార్మికులకు ప్రజలకు ఎనలేని సేవలందించాడు. ఆయన స్మారకార్థం సిసిసి కార్నర్ వద్ద భవనాన్ని నిర్మించారు. హక్కుల సమస్యలపై పోరాటాలు చేసిన నర్సయ్య ను కార్మికులు అమితంగా ఆదరించారు. ఇది ఏఐటి యుసికి మరింత బలపడడానికి దోహద పడింది. ఆ రోజుల్లో సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కు కూడా కార్మికుల్లో గట్టి పట్టు ఉండేది. వివిధ కారణాల వల్ల నర్సయ్య సికాస కు టార్గెట్ గా మారాడు. ఈ క్రమంలో 1994 సెప్టెంబర్ 21న ఆఫీసు నుంచి శ్రీరాంపూర్ కాలనీలోని ఇంటికి వస్తుండగా నర్సయ్య ను క్వార్టర్ ముందే సికాస మిలిటెంట్లు తుపాకితో కాల్చి చంపారు, ఇది ఏఐటియుసికి కోలుకోని దెబ్బ అయ్యింది, ఆయన మరణించిన ఏడాదిలోపే శ్రీరాంపూర్ అంగడి వద్ద స్మారక స్తూపం నిర్మించారు. ప్రస్తుతం సిసిసి కార్నల్ వద్ద స్మారక భవన్ (నర్సయ్య భవన్) నిర్మించారు, భార్య పిల్లలు వరంగల్ లో స్థిరపడ్డారు!నర్సయ్య ను నల్లనేల ఎల్లపుడు గుర్తు పెట్టుకుంటుంది! నర్సయ్య నాకు కూడ మంచి మిత్రుడు, మంచి మనిషి. ముఖ్యంగా శ్రీరాంపూర్ కార్మికులతో ఆయన అనుబంధం వీడనిది! నర్సయ్య అమర్ రహే!

ఎం.డి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు, 9951865223

## ఆధునిక అభ్యుదయ ఆధ్యాత్మిక భావాలు?

ప్రపంచానికి
మన భారతదేశం
అందించే
అద్భుతమైన...
అపురూపమైన...
అద్వితీయమైన...కానుక
ఆధ్యాత్మిక జ్ఞాననిధియే...!
అభ్యుదయ భావాల సంపదయే..!

కానీ ఈ ఆధునిక ఆధ్యాత్మిక
అరుణోదయ అభ్యుదయ భావాలు...


కళ్ళకు కనిపించక...
చెవులకు వినిపించక...
తెల్లవారుజామున
మెల్లమెల్లగాజి
నేలకు జాలువారు
మంచు బిందువులవోలె
విశ్వమంతా వ్యాపిస్తాయి

మనసులో
శాంతి మంత్రాలై జనిస్తాయి
గుండెల్లో
గులాబీలై పరిమళిస్తాయి
ఓంకార నాదాలై
నలుదిక్కుల ప్రతిధ్వనిస్తాయి

జనంసాక్షి

ఔను సంఘంలో సమానత్వం
ఒక్క విద్య ద్వారానే సాధ్యమని...
అసమానతలు అణచివేతలు...
అంటరానితనముండరాదని...
అందరూ భరతమాత బిడ్డలేనని...
స్వేచ్ఛ స్వాతంత్ర్యం సమానత్వం
సౌభ్రాతృత్వంతో అందరూ
అన్నాదమ్ముల్లా కలిసి మెలిసి
ప్రశాంతంగా జీవించాలన్న
అభ్యుదయ భావాలనందించిన
వారు

మహామేధావి బహు గ్రంథకర్త
బహుముఖ ప్రజ్ఞాశాలి ఉద్యమకారుడు
దళితులపాలిట దైవం రాజ్యాంగ
నిర్మాత
సూటు బూటుతో చూపుడు వేలుతో
వీధి వీధిలో విగ్రహమై విలసిల్లే
అమరజీవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..!
భగవంతునిపై నమ్మకం లేని
వారు కాదు నాస్తికులు...తమపై
తమకు నమ్మకం లేనివారే నాస్తికులన్న
ఆధ్యాత్మిక భావాలనందించిన వారు
అందమైన తలపాగాతో...
సుందరమైన కాషాయ వస్త్రాలతో...
కోటి ప్రచండ ప్రభలతో
నేటికీ...దివ్య స్వరూపుడై...
జ్ఞాన సూర్యుడై ప్రకాశించే...
విశ్వగురువు స్వామి వివేకానంద...!



"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

# రాజకీయ ప్రజాస్వామ్యం అంటే ఏమిటీ?




(నిన్నటి తరువాయి భాగం)

అనేక చరిత్రక సంఘటన ద్వారా ఈ విషయం రూఢి అవుతున్నది. పూర్తి ప్రజాస్వామ్య దేశం అని ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకుంటున్న ఈ ప్రాంతంలో కూడా నిర్బంధం అణచివేత పెట్టుబడిదారి అనుకూల విధానాలు రాజ్యమేలు తుంటే పేద వర్గాలకు బడ్జెట్లో చూపిస్తున్న పద్ధతిని ఏమనాలి! ఇది కూడా రాచరిక ముసుగులో కొనసాగుతున్న ప్రజాస్వామ్యమేనా? రాజ భోగాలకు అలవాటు పడినటువంటి రాజు ప్రజా పరిపా లనను అందిం చడం కొంత ఇబ్బందికరమే! కాబట్టి పరిపాలకులు ఎప్పుడు కూడా భోగలా లసత్వానికి దూరంగా ప్రజాసేవకు చేరువగా ఉన్నప్పుడు మాత్రమే ఆ దేశ ప్రజలకు మేలు చేకూరుతుంది. సెప్టెంబర్ 3,4, 2024 రెండు రోజులపాటు భారత ప్రధాని బ్రూనై దేశంలో పర్యటించిన సందర్భంగా అనేక ఒప్పం దాలు చేసుకోవడంతో పాటు ఆ దేశం ఏర్పడిన 1984 తర్వాత భారత ప్రధాని అక్కడికి వెళ్లడం ఇదే ప్రథమం కావడం విశేషం. భారత ప్రధాని ఆ దేశ పర్యటన చేసిన సందర్భంగా అక్కడ రాజు నివాస భవనం, వ్యక్తిగత ఆదాయం, భోగ భాగ్యాలు, విలాసాలకు ఏ రకంగా రాజు అలవాటు పడినాడు అనే అంశాలు పెద్ద ఎత్తున ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చినాయి. ఈ సందర్భంలో పాలకుల కర్తవ్యాలు విలాసాల కారణంగా వైఫల్యాలు, ఆ దేశం చరిత్ర రాజభవనంలోని వింతలు విశేషాల గురించి తెలుసుకోవడం కొంతవరకు అవసరం. అంతిమంగా దేశం ఏదైనా ప్రజలే ముఖ్యం కానీ పాలకులు కాదు అనే సిద్ధాంతాన్ని అన్వయించుకోవడం ద్వారా ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతి చోట ప్రజా ఉద్యమాలు ఎగిసి పడతాయని ఆ రకమైనటువంటి భావోద్వేగాన్ని ప్రపంచ దేశాలకు భారత దేశ ప్రజలు అందిస్తారని ఆశిద్దాం.బ్రూనై దేశం భౌగోళిక స్థితి – విలాసాల రాజభవనం చైనాకు పో రుగున ఆగ్నేయ ఆసియాలో బోర్ నియో ద్వీపంలో ఉన్న సార్వభౌమాధికారం గల ఏకైక దేశం బ్రూనై అని తెలుస్తున్నది. అంటే ఆ ద్వీపంలో ఇండోనేషియా మలేషియా కు చెందిన కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నట్టుగా అవగతం చేసుకోవాలి 7 లక్షల 48 వేల 160 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగినటువంటి ఈ దివిలో స్వతంత్ర దేశంగా 1984 జనవరి 1 నుండి బ్రూనై కొనసాగుతున్నట్లుగా చరిత్ర ఆధారాల ద్వారా తెలుస్తున్నది. చాలా కాలం పాటు ఇంగ్లాండ్ ఆధీనంలో ఉన్న ఈ దేశం స్వతంత్ర పోరాటం అనంతరం ఈ దేశం జనాభా 2010 లెక్కల ప్రకారం 4 లక్షలుగా నమోదైనది. ఈ దేశాన్ని స్టేట్ ఆఫ్ బ్రునై దారు సలాం అని పిలుస్తారు ఈ దేశం రాజధాని బ్యాండర్ శ్రీ బెగావన్ ఈ దేశం అధికార భాష మలై. వ్యక్తిగత ఆదాయమైనా రాజు కానీ పాలకులు ఎవరైనా భోగాలకు అలవాటు పడి ఖరీదైన డ్రెస్సులతో ఆడంబరాలతో రాజభవనాలు కూడా విలాసవంతంగా ఉన్నప్పుడు గొప్పదనాన్ని చెప్పుకోవడానికి మాత్రమే పనిచేస్తుంది కానీ పాలకుల పాలనా సామర్థ్యానికి కొలమానం కాదు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా జీవితాన్ని ప్రభావితం చేయగలిగే శక్తి ఉండి, విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకొని అమలు చేయడం ద్వారా ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడమే పాలకుల లక్ష్యం. ఎంతసేపు అధికార యంత్రాంగం పాలకులు, ప్రధానమంత్రి రాష్ట్రపతి రాజు వంటి పాలకుల అధికారాలు, నివాస భవనాలు, ఉపయోగించే వస్తువులు, మిగతా వ్యక్తిగత వివరాలను అధికంగా చూపడం పాలకుల ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికే కానీ ప్రజా ప్రయోజనం కొరకు కాదు అని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బ్రునై సుల్తాన్ జీవన విధానం, ఆడంబరం, పాలనాశైలి ఎలా ఉన్నదో ఒకసారి పరికిద్దాం. బ్రూనైలో సుల్తాన్ ప్యాలెస్ ను ఇస్తావా నూరుల్ ఇమన్ అని పిలుస్తారు. రెండు మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నటువంటి ఈ రాజభవనంలో 5 స్విమ్మింగ్ పూలు, 1700 బెడ్ రూములు, 250 బాత్రూములు, 110 గ్యాలరీలు ఉన్నట్లుగా పత్రికలతో పాటు గూగుల్ కథనం తెలియజేస్తున్నది. అంతేకాకుండా రాజుకు ప్రైవేటు రంగంలో 747 బోయిన్ విమానం కూడా సొంతం ఉండడాన్ని మనం గమనించాలి ప్రపంచంలోనే అత్యంత నివాస భవనంగా గిన్నిస్ రికార్డు పొందినటువంటి ఈ రాజ భవనం ఆ దేశం స్వాతంత్రం పొందిన సంవత్సరం అంటే 1984 లోనే 140 కోట్ల డాలర్లు వెచ్చించి నిర్మించినట్లుగా తెలుస్తూ ఉంటే ఇందులో సుమారు 7వేల విలాసవంత మైన కార్లు అందుబాటులో ఉంటే 41 వేల కోట్ల రూపాయలు వెచ్చిం చుకొన్న 600 రూల్స్ రాయిస్ కార్లు 400 ఫెరారీ 380 బెంటలీ కార్లు కూడా ఉన్నట్టుగా తెలుస్తున్నది ఇంకా అనేక వందలాది వాహనాలు వీరి ఆధీనంలో ఉంటే ప్రపంచంలోనే ఉన్న ఏడు ఫెరారీ 456 జీటీవెన్సీలో ఒకటి సుల్తాన్ దగ్గర ఉండడం మరింత ప్రత్యేక మైన విషయం. విలాస పురుషుడిగా పేరన్నటువంటి బ్రూనై సుల్తాన్ హాసనల్ బోల్కియా రెండవ ఎలిజబెత్ రాణి తర్వాత అత్యంత కాలం పరిపా లించిన పాలకుడు కూడా. విలాస జీవితానికి చిరునామాగా గడిపిన ఆయన జీవితం పూర్తిగా పాశ్చాత్య శైలిలో ఆడంబరాలతో కొనసాగుతుంటే ఆ రాజ కుటుంబం యొక్క మొత్తం సంపద 3 లక్షల 28 వేల కోట్లు ఉంటుంద అంచనా వేశారు చమురు సహజవాయువు ద్వారా వచ్చే ఆదాయమే ఆ కుటుంబ సంపద అని చెబుతున్నప్పటికీ ఇంత విలాసవంతమైన జీవితం గడపడం వెనుక ఉన్నటువంటి ఆంతర్యం కూడా తెలుసుకోవలసిన అవసరం చాలా ఉన్నది. 1946లో జన్మించిన సుల్తాన్ విదేశాలలో విద్యను అభ్యసించిన తర్వాత 19 వయసులోనే వివాహం చేసుకోవడం 22 ఏళ్లకే రాజుగా పట్టాభిషేకం పొందడం ఊహించని పరిణామమే 1968లో రాజుగా బాధ్యతలు చేపట్టి ఇప్పటివరకు కొనసాగుతుంటే తన ఆడంబరానికి ఆనవాలుగా అన్నట్లు 7000కి.మీ. దూరం ప్రయాణించి లండన్‌లోని ది డోర్ సిస్టర్ హోటల్లోని కటింగ్ షాపులో 16.5 లక్షలు వెచ్చించి జుట్టు ట్రిమ్ చేయించుకోవడం అంటే ఏంత ఖర్చుతో కూడుకున్నదో అర్థం చేసుకోవచ్చు బహుశా ప్రపంచంలో ఏ పాలకునికి లేనటువంటి భోగభాగ్యాలు సంపద విలాస అనుభవాలు బ్రునై సుల్తాన్‌కి ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో!.

జనంసాక్షి

ఇంత విలాసవంతమైన నేపథ్యం ఉన్న బ్రూనై సుల్తాన్‌లతో జరిపిన చర్చల సందర్భంగా బలమైన సంబంధాలకు రెండుదేశాలు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పడంతో పాటు అనేక అంశాల పైన ఏకాభిప్రాయానికి రావడం మంచిదే. కానీ ఆ సుల్తాన్ ఆడం బరాలను గమనించి మన ప్రధానితో సహా ప్రపంచంలోని ఏ పాలకులైన ఆ విలాసాలకు అలవాటుపడితే ప్రజలకు దూరమైనట్లే. తన సొంత ఆస్తి ఖర్చు పెడుతుండవచ్చు, అది అనుకరణకు ఆదర్శానికి విఘాతం కలిగించే అంశం. పాలకుడు ఎప్పుడైనా ప్రజలకు ఆదర్శప్రాయంగా నిరాడం బరంగా అందుబాటులో ఉండడం ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకోవాలి తెలంగాణ రాష్ట్రంలో తొలి ప్రభుత్వంలో టిఆర్ఎస్ నేత కే చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తన మంత్రివర్గ సహచరులని కలుసుకోవడానికి అవకాశం ఇవ్వలేదు. మరి బ్రూనై సుల్తాన్ ప్రజల విన్నపాలు అందుకోవడానికి అనుమతి ఇచ్చినట్లేనా అని ప్రజలు సందేహించే అవకాశాలు కూడా లేకపో లేదు. 'విలాసాలను తగ్గించుకుని, రాజభోగాలను విసర్జించి, సామాన్య సామాజిక జీవితానికి అలవాటుపడి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం ప్రజా జీవితంలో ఉన్నప్పుడు మాత్రమే పాలకుడు గుర్తించబడతాడు. సుల్తాన్‌కు ఆ అవకాశం ఉందా? లేక అక్కడ ప్రజలకు అవసరం లేదా ? తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది. పాలకులు ప్రజలకు దూరంగా,ప్రజలను అనుమతించకుండా, విజ్ఞప్తులు స్వీకరించకుండా ఉన్నంతకాలం ప్రజలు కూడా ఆ పాలకులను వెలివేస్తారని తెలుసుకోవడం ఎవరికైనా మంచిది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# కొడంగల్ చేరుకున్న మాదిగల మేలుకొలుపు యాత్ర



- మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

**కొడంగల్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే మాదిగలకు సంపూర్ణంగా న్యాయం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవుతో ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేయడం జరిగిందని.ఆ కమిటీ మాదిగలకు న్యాయం చేసే విధంగా రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా శుక్రవారం కొడంగల్ పట్టణం చేరుకున్న యాత్ర పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పిడమర్తి రవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అన్నారు.ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. ఈరోజు మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా కొడంగల్ ,నారాయణపేట్ ,మహబూబ్ నగర్ ,గద్వాల్ జిల్లాలలో యాత్ర ఉంటుందని అన్నారు.30 సంవత్సరాల క్రితం పెట్టిన ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఈరోజు రాత్రి జిల్లా చేరుకుంటుందని ఈనెల 30న భువనగిరిలో ముగింపు సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రములో కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు.రమేష్ బాబు, వికారాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ దస్తప్ప, కె .శ్రీను,పి. శ్రీను, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బోల్లికొండ వీరేందర్, ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దేవరకొండ నరేష్, మొగిలిగిద్ద ప్రసాద్, మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు,వజిత్, గణేష్, సాయిలు చిన్నయ్య, కనకప్ప, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..!

- జాబ్ క్యాలెండర్ అనుగుణంగా అందుబాటులోకి పుస్తకాలు
- రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్



**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంధాలయమును రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్ శుక్రవారం సందర్శించినారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పన కృషి చేస్తామని పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉద్యోగార్థులకు పోటి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవ్వాలో సలహాలు సూచనలు చేయడం జరిగినది. జాబ్ కాలెండర్ ప్రకారం నోటిపికేషన్లు వస్తాయని చక్కని ప్రణాళికతో స్కూలు పుస్తకములు, ఇంటర్ పుస్తకములు , జనరల్ పుస్తకములు చదవడం ద్వారా లబ్ది పొందుతారని తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో వికారాబాద్ కేంద్ర గ్రంథాలయమలో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ఉద్యోగార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలియజేయాశారు. ఉద్యోగార్థులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్ బాబు గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## కన్హా శాంతి వనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**రంగారెడ్డి (జనంసాక్షి)**



రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో జరగనున్న అంతర్జాతీయ యూత్ సెమినార్‌లో పాల్గొన డానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రానున్నట్లు రామచంద్ర మిషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్హా శాంతివానికి వస్తున్నాడంతో పోలీసులు పట్టిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# కిమ్స్‌లో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :**
కిమ్స్ హాస్పిటల్ కొండాపూర్‌లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సెంటర్(ఏఆర్‌సీ)లో విజయవంతంగా 300 ఫుల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికి త్సలు పూర్తి చేసినట్లు చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ అన్నే సాయి లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలం గాణ, ఏపీల్లో మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసి న ఈ ఏఆర్‌సీలో శస్త్రచికిత్సల ద్వారా రోగులకు సత్ఫలితాలు రావడం, తక్కువ సమయంలో కోలు కోవడంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పినట్లు అయిందన్నారు. కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ, డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు, సీఈఓ డాక్టర్ అభినయ్ బొల్లినేని దూరదృష్టితోనే ఇన్ని విజయాలు సాధ్య మైనట్లు చెప్పారు. తొలి బ్యాచ్‌లో ఆరుగురు వైద్యులు 6 నెలల ఫెలోషిప్ పూర్తిచేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు.

# రిటైర్డ్ ఉద్యోగస్తుల ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలి

## ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

**వనపర్తి,సెప్టెంబర్20(జనంసాక్షి):**
దాదాపు మూడు దశాబ్దాల కాలం ఉద్యోగ నిర్వహణ చేసిన రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాట్యుటీ, కామ్యుటేషన్, ఆర్జిత సెలవుల బిల్లులు గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కుబేర లో పెండింగ్ పెడితే ఎలా అని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు .విధి నిర్వహణ కాలం లో ఉద్యోగి చేసిన బ్యాంక్ అప్పులకు ఈఎంఐలు కట్టాల్సి ఉంటుందని, అదే విధంగా ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం చేసినఅప్పులు చెల్లించాల్సి ఉంటుందని, ఈ సమస్యలు ప్రభుత్వానికి తెలియదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో మాత్రం ఆర్థిక చెల్లింపులు ట్రెజరీల ద్వారా చేస్తామని ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. వెంటనే రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది సమయాపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, సబ్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిహెచ్‌సిలు, సబ్ సెంటర్లలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, వాటి ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతేకాక ఫీవర్ సర్వేను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీన గ్రామ హెల్త్ శానిటేషన్, న్యూట్రిషన్ దినోత్సవం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. పిహెచ్‌సిలు, సబ్ సెంటర్లలో సిబ్బంది, మెడికల్ సామాగ్రి కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ తదితరులు ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# మియాపూర్ డివిజన్ పరిధిలో దోమలను నివారించండి

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**
మియాపూర్ డివిజన్ పరిధిలో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణపై జిహెచ్ఎంసి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలు, దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి ప్రజలు ప్రశాంతమైన నిద్రకు దూరమవుతున్నారని, దీనిని తీవ్రమైన సమస్యగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు, ఎంటమాలజీ అధికారులతో కార్పొరేటర్ ఉమ్మడి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వాహన లోపాలను గుర్తించి ప్రతి కాలనీలలో ప్రతి రోజూ అంతర్గత రహదారులను శుభ్రం చేయడంతోపాటు చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకు పోకుండా వెంటనే తొలగించాలని, ప్రత్యామ్నాయ మార్గాలను సైతం అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. దోమల నివారణకు సంబంధించి చేపట్టవలసిన ఫాగింగ్, దోమల లార్వాను నాశనం చేయాల్సిన ప్రక్రియలో భాగంగా మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రజలలో పరిసరాల పరిశుభ్రతపై తగిన అవగాహన కల్పించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అధికారులు, ఎస్ఆర్పిలు కనకరాజు, మహేష్, ఎంటమాలజీ ఏఈ గణేష్, రాజేష్, బాలాగౌడ్, ఎస్ ఎఫ్ ఏలు, వినయ్, మహేష్, నాగరాజు, అగమ్య, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్స్‌లో డే కేర్ సదుపాయం ప్రారంభం

## ప్రారంభించిన నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :**
సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, డయాగ్నోస్టిక్స్ సహకారంతో నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మెడికల్ జెనె టిక్స్ విభాగంలో డే కేర్ సదుపాయాన్ని నిమ్స్ సంచాలకులు నగరి భీరప్ప ప్రారంభించారు. ఈ సం దర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం, అరుదైన వ్యాధుల కోసం జాతీ య పాలసీ కింద బాధపడుతున్న రోగుల చికిత్స కోసం రూపొందించ బడిందని ప్రస్తుతం నిమ్స్-సిడిఎఫ్‌డి విభాగంలో 85 మంది అరుదైన వ్యాధులతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ షగున్ అగర్వాల్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్ దలాల్, డిపార్ట్‌మెంట్ అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రజ్ఞ రంగనాథ్, అసిస్టెంట్ మెడికల్ సూపరిండెంట్స్ డా. రాకేష్, డా. చరణ్, సీనియర్ వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

## మెదక్ పట్టణంతో పాటు మండలంలో 116 మందికి అందజేత

## మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 20 ( జనం సాక్షి):**
కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ద్వారక గార్డెన్స్‌లో మెదక్ పట్టణంతో పాటు మెదక్ మండలంకు సంబంధించి 116 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరం అని ఆయన అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మెన్ చంద్రపాల్, కౌన్సిలర్ దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, షమీ, లక్ష్మినారాయణ, ఆవారి శేఖర్, గోదల సాయిరాం, రాగి అశోక్, గూడూరి క్రిష్ణ, బొజ్జ పవన్, మేడి మధుసూదన్ రావు, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, దేవులా, రమేశ్, గూడూరి శంకర్, అశోక్, దశరథం, హపీజ్ మోల్సాబ్, నాగిరెడ్డి, శివరామక్రిష్ణ, పురం వెంకటనారాయణ, మనోజ్ కుమార్ లతో పాటు మెదక్ మండల ఎంఆర్ఓ లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల వారిగా వర్గీకరణ చేపట్టాలి

## మాదిగ రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేపట్టాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా నారాయణపేట చేరుకున్న యాత్ర పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పిడమర్తి రవి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి10 జిల్లాలలో మాదిగల జనాభా ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని ఆయన అన్నారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు.ఈ మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా కొడంగల్ నారాయణపేట్ మహబూబ్నగర్ గద్వాల్ జిల్లాలలో యాత్ర ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని, జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఈరోజు రాత్రి జిల్లా చేరుకుంటుందని ఈనెల 30న బోనగిరిలో ముగింపు సభ ఉంటుందని అన్నారు. అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సభాధ్యక్షుడు కౌన్సిలర్ మహేష్, మాదిగ జేఏసీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు టీ మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బోల్లికొండ వీరేందర్ ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ ఉన్న రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దేవరకొండ నరేష్,మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, వజిత్, గణేష్ ,నారాయణపేట దళిత ప్రజాసంఘాల నాయకులు మాదిగ జేఏసీ నారాయణపేట నియోజకవర్గం కన్వీనర్ తాయప్ప, మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కే పాండు, బి రమేష్ ,చంటి ,హనుమంతు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కన్నయ్య, ప్రభు, బాబు, వినోద్ చెవుల హనుమంతు, బండ గొండ మాజీ ఎంపీటీసీ రాజు, ముస్తాపేట రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్

**వెల్దుర్తి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
మండలంలో 9260 మంది సభ్యులు ఉన్నారని తల ఒకరు సామాజిక ప్రగతిలో భాగంగా నా మొక్క నా బాధ్యత అనే నినాదంతో మొక్క నాటి మూడు సంవత్సరాల వరకు కాపాడాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఐకెపి కార్యాలయంలో 16వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హాజరై మాట్లాడారు.. అన్ని గ్రామ సంఘాలు సభ్య సంఘాల సభ్యులు ఆర్థిక ప్రగతిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 130 శాతం బ్యాంకు లింకేజీ, బ్యాంకు లింకేజీ ఎన్ పిఏ 0.5 శాతం ఉండాలని చెప్పారు. ప్రతి మహిళ కనీసం 10,000 నుండి 30 వేల వరకు ఆదాయం వచ్చేలా సుస్థిర జీవనోపాదులు కల్పించాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. ఈ సమావేశంలో ఆదాయ వ్యయాలు, మహిళా శక్తి ప్రోగ్రాం, డైరీ, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, మొదలగు అంశాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు నవనీత, ఏపీఎం శంకరయ్య, సీసీలు సత్యం, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, కిషన్, రజిత, సోషల్ యాక్షన్ కమిటీ మెంబర్ ముక్తా బాయి, అన్ని గ్రామ సంఘాల ఆఫీసు బేరర్స్ పాల్గొన్నారు.

# పల్లెల్లో సైతం భాజపాకు బలమైన ఓటు..!

## స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు

## భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**న్యాల్ కల్, సెప్టెంబర్ 20, (జనం సాక్షి) :**
నగరాలు, పట్టణాల్లో కాకుండా పల్లె ప్రాంతాల్లో సైతం భాజపాకు బలమైన ఓటు బ్యాంకు ఉందని, తాజాగా జరిగిన ఎంపీ ఎన్నికల్లో అది తేట తెల్లమైందని, ప్రధాని మోదీ పాలనలో కొనసాగుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజానికం భాజపాకు సంపూర్ణంగా మద్దతు ఇచ్చేందుకు కదిలి వస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలు పోటీ చేసి విజయం సాధించేందుకు శతవిధాల దృష్టిసారిస్తామని సంగారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన న్యాల్ కల్ లో పార్టీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం పార్టీ ముఖ్య నేతలతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని పలు కాలనీలో కాలినడకన వెళ్లి పలువురు చిరు వ్యాపారులు, పలు గృహాలు, యువతి, యువకుల చేత సభ్యత్వ నమోదు చేయించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 40 వేల సభ్యత్వం తగ్గకుండా, ప్రతి బూతుకు కనీసం 210 సభ్యత్వాలను చేపట్టి పార్టీని మరింతగా బలోపితం చేయనున్నట్లు గోదావరి అంజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కోసం మరింతగా వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. న్యాల్ కల్ మండలంలో 62 బూతులకు గాను, ప్రతి బూతులో 210 సభ్యత్వ నమోదు చేపట్టాలని మండల పార్టీ శ్రేణులకు సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారంన జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో 1500 మేర సభ్యత్వ నమోదు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు బి ఎల్ నరసయ్య, విద్యాసాగర్ రెడ్డి, నౌబాత్ జగన్నాథ్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, గొల్ల భాస్కర్, మల్లేష్ గంగువార్, నవీన్ కుమార్, రాహుల్, కాశీనాథ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ సంతోష్**

గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)

పునరావాస కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు గురువారము పునరావాసం, పునరావాస కేంద్రాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముఖ్యంగా చిన్నొనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామాల నిర్వాసితులను ఆర్ అండ్ ఆర్ సెంటర్లకు వెంటనే తరలించాలన్నారు.బాధిత కుటుంబాలకు భూములను కేటాయించి, ప్లాట్లు, భవనాలు, పునరావాసం కోసం షిఫ్టింగ్ చార్జీలు, శ్రమ చార్జీలు, రోడ్లు, త్రాగునీరు ,విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నెట్టెంపాడు ప్రాజెక్ట్ పరిధిలో గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో భూమి స్వాధీనం, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, చిన్నొనిపల్లి గ్రామంలో అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల, విద్యుత్ వంటి పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ర్యాలంపాడు గ్రామంలో అన్ని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్ట్ పరిధిలో ధరూర్ మండలంలోని నాగర్ దొడ్డి గ్రామంలో విద్యుత్, అంతర్గత రహదారులు, గ్రామ పంచాయతీ మరియు ప్రాథమిక పాఠశాల వంటి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, తహసీల్దార్‌లు ఫీల్డ్ విజిట్లు చేసి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. రేవులపల్లి, గార్లపాడు, ఉప్పేర్ గ్రామాలలో ఏవైనా పనులు పెండింగ్ ఉంటే, వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీవో రామ చందర్, ఇరిగేషన్ ఇంజనీర్ రహీముద్దీన్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరమేశ్వరి, తహసీల్దార్ సరితారాణి ,డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ పాల్గొన్నారు.

# రక్తహీనత నిర్మూలన చర్యలు చేపట్టాలి

- తల్లి బిడ్డల సంక్షేమం కోసం పోషణ అభియాన్
- గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకు పోషకాహారం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునేలా వారిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో ఈ నెల ఒకటి నుండి 30 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసంలో సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై వివరించాలన్నారు. జిల్లాలోని 1504 అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, తల్లి, బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన హారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పోషణ, ఆరోగ్య శుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించేలాచూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి, వైద్య శాఖ సిబ్బందిచే కలెక్టర్ పోషణ అభియాన్ కార్యక్రమం అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అక్షరబ్యాస కార్యక్రమం, అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, 7వ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, అంగన్వాడి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లి, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా 'గాయత్రీ దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పిడి గీత, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు ఇంజక్షన్లతో వచ్చి రాని వైద్యం

- వైద్యం వికటించి మహిళ పరిస్థితి విషమం
- కాళ్ల నొప్పుల కోసం వెళితే కాలయముడయ్యాడు
- దుద్దెడలో ఆర్‌ఎంపి వైద్యుని నిర్వాకం




**కొండపాక, సెప్టెంబర్,20(జనం సాక్షి)**

కొండపాక మండల పరిధిలోని దుద్దడ గ్రామంలో ఓ ఆర్‌ఎంపీ వైద్యుడు తనకు వచ్చిరాని వైద్యం చేయడంతో ఓ మహిళ ప్రాణాపాయ పరిస్థితుల్లో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతుంది. బాధితురాలు భర్త తేలు నర్సింలు తెలిపిన వివరాల ప్రకారం... కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరి కాళ్ల నొప్పులు వస్తున్నాయని భర్త నరసింహులు తో కలిసి గురువారం మధ్యాహ్నం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఆర్‌ఎంపీ ఆంజనేయులు వద్దకు వెళ్ళింది. మహేశ్వరుని పరీక్షించిన ఆర్.ఎం.పి ఆంజనేయులు ఆమెకు సెలైన్ ఎక్కించాడు. ఇంతలో మహేశ్వరి వాంతులు చేసుకోవడంతో వెంటనే ఆర్‌ఎంపీ డాక్టర్ ఆమెకు ఇంజక్షన్ చేశాడు. ఇంజక్షన్ చేసిన కొద్దిసేపటికే మహేశ్వరి కళ్ళు తేలేసి స్పృహ కోల్పోయింది. ఇది పరిశీలించిన ఆర్‌ఎంపి ఆంజనేయులు సదరు మహిళను అక్కడే వదిలేసి తనకు అర్జెంటు పని ఉందంటూ సిద్దిపేటకు వెళ్ళిపోయాడు. మహేశ్వరి పరిస్థితి విషమించడంతో భర్త నర్సింలు ఆమెను ఆటోలో సిద్దిపేటలోని ఒక ప్రైవేటు దవాఖానకు తీసుకువెళ్లాడు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. చేసేది ఏమీ లేక భర్త నర్సింలు తన భార్యను అంబులెన్స్ లో హైదరాబాదులోని యశోదా దవాఖానకు తీసుకువెళ్లాడు. కాగా ప్రస్తుతం మహేశ్వరి పరిస్థితి విషమంగా ఉందని భర్త నరసింహులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న తన భార్యకు ఇంజక్షన్లు ఇచ్చి ఈ పరిస్థితికి తీసుకువచ్చింది ఆర్ ఎం పీ వైద్యుడు ఆంజనేయులు కారణం అని బాధితుల మహిళా తరపు బంధువులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం ఆమె నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా 3 వ తరగతి విద్యార్థులచే తెలుగు వాచకం చదివించారు. విద్యార్థుల లెస్సన్ ప్లాన్ లను పరిశీలించారు.స్టాఫ్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతాన్ని చూశారు.అక్కడే కొనసాగుతున్న అంగన్ వాడి -1 కేంద్రానికి వెళ్లి శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని6వ తరగతి గదికి వెళ్లి శనివారం జరిగే పేరెంట్స్ మీటింగ్ కు తల్లి దండ్రులను తప్పకుండా తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే శుక్ర, శనివారాల్లో జరిగే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లో ఏమి మాట్లాడుకున్నారనే విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.తరగతి గదిలో వెనక ఉన్న విద్యార్థులను ముందుకు, ముందు ఉన్న విద్యార్థులను వెనకకు మార్పులు చేర్పులు చేయాలన్నారు.గత సంవత్సరం పదో తరగతిలో 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారని, ఈసారి 100% ఉత్తీర్ణత రావాలన్నారు. ప్రతి రోజు పాఠశాలకు వస్తేనే హాజరు శాతం పెరుగుతుందని, తద్వారా ఫలితాలు కూడా మెరుగుపడతాయని ఆమె చెప్పారు. పదవ తరగతిలో ప్రతి ఒక్కరూ 9.5 జిపిఏ సాధించాలన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఈ పాఠశాలకు మళ్లీ ఒకసారి వస్తానని కలెక్టర్ తెలిపారు.

**తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి**

తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొల్లంపల్లి మహిళలు ఖాళీ కడవలు తీసుకొని జడ్పీ పాఠశాలలో ఉన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే చర్యలు

**ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో ఒక వర్గాన్ని గానీ, ఒక మతాన్ని గానీ కించపరుస్తూ లేదా రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, విద్వేషాన్ని దుష్ప్రచారం చేసిన, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా,ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు,ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్‌నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు.సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించాలని సూచించారు.



# వైద్య సేవలు జిల్లా నలుమూలల విస్తృతం చేయాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

వైద్యసేవలను జిల్లా లోని నలుమూలల గల పల్లె ప్రజలకు కూడా ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఈసందర్బంగా ఉచితంగా రక్త పరీక్షలతో పాటు స్కానింగ్ మందులు పంపిణి వైద్యసేవాలు అందించడం తో యశోదకేర్ హాస్పిటల్ వైద్యులు రవీందర్ లకావత్ ,ప్రీతి రెడ్డిల తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించించారు.శుక్రవారం పట్టణం లోని పాత గంజ్ లోగల యశోదకేర్ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మహిళలు యువతుల ఆరోగ్య సమస్యలపై నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంబించారు అనంతరం శిబిరానికి హాజరైన మహిళల బాగోగులు అడిగి తెలుసు కున్నారు ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి కార్యదర్శి బాలాజీ కాంబ్లె కోశాధికారి మోహన్ కుమార్ జనార్ధన్ రవికుమార్ గౌడ్ కన్న జగదీష్ సదానంద్ చారి బీమ్ చందర్ గౌడ్ హాస్పిటల్ సిబ్బంది సురేష్ వినాయక్ విమల వెంకటేష్ పాల్గొన్నారు.

# విశ్రాంత ఇన్‌స్పెక్టర్‌ను అభినందించిన ఎస్పీ



**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 20(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీసు అధికారుల సంఘానికి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన విశ్రాంత ఇన్ స్పెక్టర్ టి.వేణు గోపాల స్వామిను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీసు అధికారుల సంఘానికి, జిల్లా తరపున టి. వేణు గోపాల స్వామి విశ్రాంత ఇన్ స్పెక్టర్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక అయిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో వినిపిస్తామని, నిరంతరం విశ్రాంత పోలీసు అధికారుల సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు విశ్రాంత ఉద్యోగులు పోలీసు సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ అఫ్జల్, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ రావ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, జీవన్, జహింగీర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలి



**ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి**

**హత్నూర సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని సంగారెడ్డి- నర్సాపూర్ ప్రధాన రహదారిపై నస్తీపూర్ గేటు వద్ద గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమిస్తూ ప్రగతి పథంలో నడుస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఉద్యోగ వ్యాపార రంగాల్లో రాణిస్తూ మహిళా శక్తి ఏమిటో చాటి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, అజ్మత్ అలీ, శ్రీకాంత్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులకు సత్వర పరిష్కారం




**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 20(జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరించడానికి జిల్లాలోని సమస్త రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై యున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వ తేది నాటికి జిల్లాలో సుమారుగా 10,400 దరాఖాస్తులు పెండింగ్‌లో ఉంటే జులై, ఆగస్టు , సెప్టెంబర్ లో వచ్చిన దరఖాస్తులను కూడా కలుపుకుంటే మొత్తంగా సుమారుగా 14,000 దరఖాస్తులు వచ్చాయన్నారు. గడిచిన రెండున్నర నెలల్లో జులై, ఆగస్టు,సెప్టెంబర్ 20వ తేదీ వరకు సుమారుగా 10,000 దరఖాస్తులు పరిష్కరించబడినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదని వచ్చే వారం నుండి ప్రతి సోమవారం నాడు అన్ని తహశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి పెద్ద ఎత్తున నిర్వహించబడుతుంది, కావున ప్రజలందరూ భూమి, ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహశీల్దారు లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో సోమవారం రోజున ప్రజావాణిలో సంబందిత కార్యాలయాలలో సంప్రదించగలని, దరఖాస్తుపై (7) పని దినములలో వ్రాత పూర్వకముగా మీకు సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అందని ద్రాక్షలా ఈజేహెచ్ఎస్ వైద్యం

- ఉచిత చికిత్సకు నోచుకోని జర్నలిస్టులు
- ఉద్యోగులు, పింఛన్ దార్లకు కూడా మొండి చెయ్యే..!
- యూజ్ లెస్‌గా క్యాష్ లెస్ ట్రీట్ మెంట్




**వనపర్తి,సెప్టెంబర్20(జనంసాక్షి):**

2018 కంటే ముందు అక్రిడేటెడ్ జర్నలిస్టులు, ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత వైద్యం అందించడానికి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎంప్లాయీస్, జర్నలిస్టు హెల్త్ స్కీం (ఈజేహెచ్ఎస్) కింద కార్పోరేటెడ్ స్థాయి వైద్యం అందేది. కాని ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులను సకాలంలో విడుదల చేయడం లేదని, కోట్లాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు ఈజేహెచ్ఎస్ కార్డులపై చికిత్సలు చేయడానికి నిరాకరిస్తున్నారు. హెల్త్ కార్డులు కలిగిన జర్నలిస్టులు, ఉద్యోగులు, రిటైర్డు ఎంప్లాయీస్ కు వైద్యం చేయడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ తో పాటు పలు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్లను నెలకొల్పారు. కాని వాటిలో డాక్టర్లను నియమించినప్పటికీ, స్పెసిలైజేషన్ డాక్టర్లు పరీక్షా యంత్రాలు, ఆపరేషన్ థియేటర్లు లేవు. అవుట్ పేషెంట్ విధానంలో పరీక్షించి డాక్టర్లు సాధారణ మందులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు. ప్రత్యేక చికిత్సల కొరకు రెఫరల్ హాస్పిటల్స్ కు రెకమెండ్ చేస్తున్నా, ప్రైవేటు యాజమాన్యాలు రోగులను అడ్మిట్ చేసుకోడం లేదు.

### జర్నలిస్టులను పట్టించుకోవడంలే

తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా వివిధ వెసులుబాట్లు కల్పించడానికి అక్రిడిటేషన్లు జారీ చేశారు.అందులో ఉమ్మడి జిల్లాల్లో ఉచితంగా, అంతర్ జిల్లాలకు (1/3) వన్ థర్డ్ పద్దతిలో టికెట్లు కొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం మాత్రమే కొనసాగుతున్నది .అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడమనే అంశం కొన్ని దశాబ్దాలుగా ఎన్నికల హామీగానే మిగిలిపోయింది. కాగా హెల్త్ కార్డులు కలిగిన జర్నలిస్టులు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ఉచితంగా చికిత్స చేయడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల మాదిరిగా డబ్బులు చెల్లించి చికిత్స చేయించుకున్న అనంతరం మెడికల్ బిల్లులు పెట్టి రీయంబర్స్ మెంటు చేయించుకునే విధానం లేకపోవడం వల్ల జర్నలిస్టులకు ఈహెచ్ఎస్ కార్డుల వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు.

### ఉద్యోగులు పింఛనర్లకూ అదే తీరు


ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అటకెక్కింది. నగదు రహిత వైద్యసేవలు అందక ఉద్యోగులు, పింఛన్‌దారులు గగ్గోలు పెడుతున్నారు. నగదు రహిత ఆరోగ్య కార్డుతో వైద్యం చేయడానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. డబ్బులు చెల్లించనిదే అడ్మిట్ చేసుకోవడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఉద్యోగులు గత్యంతరం లేక లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం పొందుతున్నారు. ఆరోగ్య పథకంతో తమకు ప్రయోజనం పెద్దగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నా, పూర్తిస్థాయిలో పరిష్కారం కనుగొనడంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టడం లేదని పేర్కొంటున్నారు.

### ఆస్పత్రులకు బకాయిలతో

ఈహెచ్ఎస్ పరిధిలో సుమారు 5.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 20 లక్షల మంది ఈ పథకంలోకి వస్తారు. ఈహెచ్ఎస్ కార్డు చూపిస్తే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఫీజులేమీ తీసుకోకుండానే అడ్మిషన్ ఇచ్చి వైద్యం చేయాలనేది ఈ పథకం ఉద్దేశం. ఆస్పత్రులకు ఆ సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తుంది. అయితే ప్రభుత్వం సకాలంలో బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో.. ఆస్పత్రులు నగదు రహిత వైద్యం అందించడంపై ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగ సంఘాల నేతల లెక్కల ప్రకారం.. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు దాదాపు రూ. 500 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఈహెచ్ఎస్ పథకంతోపాటు రీయింబర్స్‌మెంట్‌ను కూడా అమలు చేస్తోంది. ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులెవరైనా అనారోగ్యానికి గురైతే.. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో సొంత డబ్బుతో చికిత్స చేయించుకోవాలి. తర్వాత ఆస్పత్రి బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే.. ఆ సొమ్ము రీయింబర్స్‌మెంట్ అవుతుంది. కానీ దీనితో తీవ్ర ఇబ్బంది ఎదురవుతోందని ఉద్యోగులు, పెన్షనర్లు వాపోతున్నారు. చికిత్సల కోసం రూ.10 లక్షల బిల్లు అయితే.. రూ.లక్ష, లక్షన్నర మాత్రమే వెనక్కి ఇస్తున్నారని, అది కూడా ఆరేడు నెలల నుంచి రెండేళ్ల సమయం పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగదు రహిత వైద్య పథకం సరిగా అమలవకపోవడం, రీయింబర్స్‌మెంట్ పూర్తిగా రాకపోవడంతో ఈహెచ్ఎస్ పథకం వల్ల జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులకు పింఛనర్లకు ఉపయోగపడని ఈహెచ్ఎస్ కార్డుల గురించి పాలకులు ఇప్పటికైనా దీనిపై దృష్టిసారించి అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని ఆయా వర్గాలు కోరుతున్నాయి.







# అడుగడుగునా తిరుగుబాటు..

- గీతా రామస్వామి

(గత సంచిక తరువాయి)

యూనివర్సిటీలో నా ఆలోచనలు 1971లో నేను కోఠీలోని యూనివర్సిటీ వుమెన్స్ కాలేజీలో బీఎస్సీ (ఎంపీసీ)లో చేరాను. ఆ క్యాంపస్ చాలా అందంగా ఉండేది. కానీ అక్కడి ప్రధాన భవనాన్ని ఎప్పుడో 1798'1805 మధ్య హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా పనిచేసిన కర్నల్ జేమ్స్ అకిలెస్ కిర్క్‌పాట్రిక్ నిర్మించాడట. దాంతో నేను చేరేటప్పటికే ఆ భవనం చాలా వరకూ శిధిలావస్థకు చేరుకుంది.కొన్ని తరగతి గదుల గోడలు పెచ్చులూడి వేలాడుతుండేవి. దూలాల నిండా లెక్కలేనన్ని పావురాలు. పైకప్పు చాలాచోట్ల లీకయ్యేది. అక్కడక్కడ కొంత భాగం కూలి కూడా పోతుండటంతో మమ్మల్ని అటువైపు వెళ్లనిచ్చే వారు కాదు. మా తరగతులన్నీ ఎక్కువగా వెనకవైపున ఉన్న, ఒకప్పటి ఏనుగుల శాలల్లో నిర్వహిస్తుండేవాళ్లు.. మొదట్లో అసలా ప్రాంగణం మొత్తం 60 ఎకరాలకు పైగా విస్తరించి వుండేదట. మేం చదువుకునే నాటికి అది 42 ఎకరాలకు కుచించుకుపోయింది. భవనం మాట అటుంచి, అసలు నాకా కాలేజీ వాతావరణమే చాలా నిరాశాజనకంగా అనిపించేది. ఆడపిల్లలూ, మగపిల్లలంతా కలిసి హాయిగా చదువుకునే స్కూలు నుంచి వచ్చిన నాకు ఆ ఆడపిల్లల కాలేజీలో ఊపిరి ఆడనట్లుండేది. పైగా ఆ అమ్మాయిల్లోనూ రెండు గ్రూపులు. ఒకరంటే ఒకరికి పడకపోవటం లాంటిదేం లేదుగానీ ఏ గ్రూపు వాళ్లు ఆ గ్రూపుకే అతుక్కుపోయి ఉండేవాళ్లు. ముస్లిం అమ్మాయిలు బురఖాలు వేసుకుని వచ్చేవాళ్లు. కాలేజీ గేటు దగ్గరకు రాగానే వాటిని తీసి, దాచిపెట్టేసి చుట్టుపక్కల సినిమా థియేటర్లలో మార్నింగ్ షోలకు వెళ్లిపోయేవాళ్లు, లేదంటే కోఠీలోని తాజ్‌మహల్ హోటల్లో కూర్చునే వాళ్లు. నా అమాయకత్వానికి ఇదంతా కాస్త చిత్రంగానూ, చికాకుగా కూడా అనిపించేది' మగవాళ్ల చూపులను తప్పించుకోవాలనే అనుకుంటే ఆ అమ్మాయిలు ఇంట్లోనే వుండి పోవచ్చుకదా అనుకునేదాన్ని. అప్పట్లో నగరంలో ఉడిపి బ్రాహ్మలు నడిపే తాజ్‌మహల్ హోటళ్లు నాలుగు ఉండేవి, నాలుగూ వేటికవే ప్రత్యేకం. సికింద్రాబాద్ తాజ్ అంటే కుర్రకారుకు ప్రాణం. నారాయణగూడ తాజ్ యువ అభ్యుదయవాదుల అడ్డా. కోఠీలోని తాజ్ కేమో ఎక్కువగా అమ్మాయిలు వెళుతుండేవాళ్లు. ఇక అబిడ్స్ తాజ్ అన్ని రకాల వారితో ఎప్పుడూ కిటకిటలాడుతుండేది.

ఆ రోజుల్లో నా పరిస్థితి చెప్పాలంటే' తీర్పరితనం చాలా జాస్తిగా ఉన్న హిందూ ఆడపిల్లని! విషయం ఏదైనా సరే, చాలా వేగంగా నిర్ణయానికి వచ్చేసేదాన్ని. ఎక్కడైనా సరే అధికారాన్నీ, పెత్తందారీతనాన్నీ ఎదిరించాలంటే అందుకు' ప్రత్యక్షంగా సంఘర్షణకు దిగటం నుంచి సంప్రదింపులు, చర్చలు, తిరుగుబాటు వరకూ.. రకరకాల మార్గాలుంటాయని నాకు అప్పటికి తెలీదు. అది తెలుసుకోవటానికి చాలాకాలమే పట్టింది. తర్వాత్తర్వాతి కాలంలో నేను నక్సలైట్లలో చేరినప్పుడు నాన్న తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే' ఆయన దగ్గర స్వయంగా నేనీ సంప్రదింపులు, తిరుగుబాటు పంథాలనే అనుసరించాను. ఇక కాలేజీలో హిందూ సంప్రదాయాల పట్ల అంత పట్టింపుల్లేనివారు మంచి స్నేహితులయ్యారు. వారిలో తప్పకుండా చెప్పుకోవాల్సింది సుమిత్ సిద్ధు అనే సిక్కుల అమ్మాయి గురించి. తను చాలా నిరాడంబరంగా, స్థిరంగా వుండేది. బహిష్టు నొప్పులు నన్ను ఎక్కువగా బాధిస్తుంటే బలవంతంగా నా చేత కాస్త ఎక్కువ దూరం నడిపించి, అవి తగ్గిపోయేలా చేసేది. మా బృందంలో ఇంకా గీతా పటేల్, కిరణ్ మిర్‌చందాని కూడా వుండేవాళ్లు గానీ.. నేను ఒక్క సుమిత్ సిద్ధూతోనే చాలా ఏళ్ల పాటు స్నేహాన్ని కొనసాగించగలిగాను. మేం తరచూ ఆమె ఇంట్లోనే కలుసుకునేవాళ్లం. వాళ్లు ఆర్‌ఆర్‌లాబ్స్ (రీజినల్ రీసెర్చ్ లాబొరేటరీస్) క్వార్టర్లలో ఉండే వాళ్లు. పెద్ద విశాలమైన ఇల్లు, దాంట్లో సుమిత్‌కు ప్రత్యేకంగా ఒక గది వుండేది. నా స్నేహితుల్లో చాలామంది కుటుంబాలు మాకంటే చాలా సంపన్నమైనవి, భిన్నంగా కూడా ఉండేవి. వాళ్లతో గడపటం వల్ల నేను చాలా విషయాలు తెలుసుకున్నాను, నేర్చుకున్నాను కూడా. వాళ్ల ఇళ్లలో వ్రతాలు, తంతులు, మతపరమైన కార్యక్రమాల వంటివి దాదాపు ఉండేవి కాదు. బహుశా, వాళ్ల వర్గ నేపథ్యాలే అందుకు కారణం కావచ్చు.

తల్లిదండ్రులతో వాళ్ల సంబంధాలు స్నేహపూర్వకంగా వుండేవి. సంప్రదాయాల బరువు, ఆ భారం మోయాల్సిన అవసరం లేకపోవటం వల్లనే కావొచ్చు, వాళ్లు స్వేచ్ఛాయుతంగా, కొంత హేతుబద్ధమైన జీవితం గడుపుతున్నారనిపించేది. ఉదాహరణకు, వాళ్లు అదే పనిగా ప్రతిరోజూ బట్టలు ఉతుక్కునేవాళ్లు కాదు, వాటిని బయట గాలికి ఆరేసే వాళ్లు. ఒక రోజు స్నానం చేయకపోతే వాళ్లింట్లో మిన్నేమీ విరిగి మీద పడదు. వాళ్లు తినే తిండి కూడా ఆసక్తిగా వుండేది. ఓ రోజు ఛోళే భతూరే తింటే, మరో రోజు అండా భుర్జీ, ఇంకో రోజు ఆలూ పరాఠా.. ఇలా వుండేది వాళ్ల మెనూ. భోజనం తర్వాత ఎప్పుడూ పాయసమే కాదు.. పుచ్చకాయ ముక్కలతో కస్టర్డ్, శ్రీఖండ్ లేదా చాక్లెట్ కేక్.. ఇలా రకరకాలుండేవి. వాళ్లు తమ బంధువుల్లో మగపిల్లలతో కూడా సన్నిహితంగా మెలిగేవారు. కానీ చాలా బ్రాహ్మణ కుటుంబాల పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. అన్నీ విభజనలే! మా ఇంట్లో అయితే అమ్మ ప్రతి రోజూ.. 'ఏ మగాడినీ నమ్మొద్దు, చివరికి మీ సొంత తండ్రిని కూడా! పొరపాట్న ఎవరన్నా అబ్బాయి పక్కన కూర్చున్నారో మీకు గర్భం వచ్చేస్తుంది.. జాగ్రత్త' అని మా ఐదుగురు బుర్రల్లోకీ ఎక్కించేస్తుండేది.

అమ్మాయిలంతా ఎప్పుడూ క్లాసు పుస్తకాల్లోనే తలలు దూర్చుకుని కూర్చునే వాళ్లు. వేరే పుస్తకాలవైపు కన్నెత్తి కూడా చూసేవాళ్లు కాదు. ఇలా ఆ కాలేజీలో చదివిన ఏడాది కాలమూ నాకు పరమ దుర్భరంగా గడిచిందనే చెప్పాలి. హాయిగా ఐఐటీలో చేరాల్సిన దాన్ని, అనవసరంగా మా వాళ్లు అడ్డుపడి చెడగొట్టారని నెలల తరబడి బాధపడటం తప్పించి.. ఆ కాలేజీ రోజుల గురించి నాకు మరేం గుర్తు లేదు!ఒకే ఒక్క ఊరట ఏమిటంటే, ఆ కాలేజీలో నాకు కొందరు బ్రాహ్మణేతరులు, 'ఎలాగైనా సరే ఉద్యోగం సంపాదించుకుని, మీరు మీ సొంత కాళ్ల మీద నిలబడాలి' అని చెబుతూనే ఉండేది.

**ఎంత వైవిధ్యభరితమైన, ఆసక్తికరమైన** స్నేహితులున్నప్పటికీ నాకా వుమెన్స్ కాలేజీ మాత్రం చాలా నిరాసక్తంగా వుండేది. మొదటి సంవత్సరం పూర్తయ్యే నాటికే నేనింక ఇక్కడ ఉండకూడదని గట్టి నిర్ణయానికి వచ్చేశాను. వేరే మార్గాలేం ఉన్నాయా అన్న వెతుకులాటలో నాకు ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీలో' బీఎస్సీ స్పెషల్ కోర్సు ఒకటి కనిపించింది. ఒక రకంగా అది ఆనర్స్ కోర్సు లాంటిది, ప్రధానమైన మూడు సబ్జెక్టులూ కష్టమైనవే. అయినా సరే, నాకు అదేం పెద్ద ఇబ్బందిగా కనిపించ లేదు. అప్పటికే నేను చదువుతున్న కెమిస్ట్రీని వదిలేసి స్టాటిస్టిక్స్ తీసుకోవాల్సి వచ్చినా లెక్కచేయకుండా నేను ఉస్మానియా క్యాంపస్‌కు మారిపోయాను. సుమిత్ సిద్ధూ కూడా నాతో పాటు క్యాంపస్‌కి వచ్చేసింది. నాన్న కూడా అభ్యంతరం చెప్పలేదు' కానీ అక్కడ చేరిన తర్వాత ముమ్ముందు ఏం జరగనుందో లీలామాత్రంగా ఊహించగలిగినా ఆయన నన్ను వెంటనే చదువు మాన్పించేసే వాళ్లన్నది నిస్సందేహం! నేను 1972లో ఉస్మానియా యునివర్సిటీలో.. మ్యాథ్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా బీఎస్సీ రెండో సంవత్సరం కోర్సులో చేరాను. ఓయూ క్యాంపస్ అందంగా మనసుని ఆవహించేసింది. విశాలమైన తరగతి గదులూ, పెద్దపెద్ద వరండాలూ, శుభ్రమైన బాత్రూములూ, ఎటుచూసినా బోలెడన్ని ఖాళీ ప్రదేశాలతో విస్తారమైన ప్రాంగణం' ప్రతి రోజూ క్యాంపస్‌కు వెళ్లాలంటేనే ఎంతో ఉత్సాహంగా వుండేది. విద్యార్థుల్లో అటు పల్లెల నుంచి, ఇటు పట్టణాల నుంచి వచ్చినవాళ్లు, అమ్మాయిల్లో బురఖాలు, లంగా వోణీలు, ట్రౌజర్లు వేసుకునే వాళ్లు.. ఇలా భిన్న రకాల నేపథ్యాల నుంచి వచ్చిన వారితో క్యాంపస్ చాలా ఆకట్టుకునేలా ఉండేది. ఎంతో కళాత్మకంగా ప్రాచీన శైలిలో నిర్మించిన ఆర్ట్స్ కాలేజీ, లైబ్రరీ భవనాలు చూపరులను కట్టిపడేస్తుంటే' మరోవైపు మా సైన్స్ కాలేజీ బిల్డింగు మాత్రం చాలా సాదాసీదాగా ఉండేది. బిల్డింగే కాదు, లోపల విద్యార్థులూ అంతే అనాసక్తంగా, ఎప్పుడూ పాఠ్యపుస్తకాల్లో తలలు దూర్చి కూర్చునేవాళ్లు. అదే ఆర్ట్స్ కాలేజీ వైపు చూస్తే అందమైన విద్యార్థినీవిద్యార్థులు, మేధావులైన లెక్చరర్లతో కళకళలాడిపోతుండేది. అక్కడి పిల్లలంతా విస్తృతంగా, రకరకాల పుస్తకాలు చదివేస్తుండే వాళ్లు. అప్పటికి నేను కేట్ మిలెట్, జర్మెయిన్ గ్రీర్, గ్లోరియా స్టెయినెమ్.. ఇలా చాలామంది ఫెమినిస్ట్ రచయితలను చదువుతున్నాను. నాలాంటి అభిరుచులు వున్న మిత్రులు ఎవరు దొరుకుతారా అని క్యాంపస్‌లో నా కళ్లు ఎప్పుడూ వెతుకుతూనే ఉండేవి.సరిగ్గా నేను ఉస్మానియా యూనివర్సిటీలో చేరడానికి రెండు నెలల ముందు అక్కడ జరిగిన ఓ సంఘటన నా జీవిత గమనాన్నే మార్చేసింది. 14 ఏప్రిల్ 1972. ఆ రోజు అంతర్ కళాశాలల క్విజ్ పోటీల్లో పాల్గొనేందుకు నేను మా కాలేజీ బృందంతో కలిసి ఉస్మానియా క్యాంపస్‌కు వెళ్లాను. సాయంత్రం సుమారు 4 గంటల ప్రాంతంలో' మా పోటీలు జరుగుతున్న యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ భవనం ఎదురుగా విద్యార్థుల మధ్య ఏదో గొడవ మొదలైంది. వెంటనే నిర్వాహకులు వచ్చి మా క్విజ్ పోటీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడ ఒక విద్యార్థి హత్య జరిగిందట. ఎవరా విద్యార్థి అని ఆరా తీస్తే 'జార్జి రెడ్డి' అనే ఓ మొండిఘటం అని చెప్పారు. నేను అదేదో విద్యార్థి గూండాల గొడవ ఏదో అనుకుని, పెద్దగా పట్టించుకోకుండా అక్కడ్నించి వచ్చేశాను. యూనివర్సిటీలో చేరిన తర్వాతే తెలిసింది.. జార్జిరెడ్డి అంటే ఎవరో, ఆయనను ఎందుకు చంపారో! 1960లలో ఉస్మానియా క్యాంపస్ మొత్తం భూస్వామ్య, పెత్తందారీ వైఖరులతో, కులమత వర్గాలుగా విడిపోయి, చిల్లర రాజకీయాలతో నిండిపోయింది.

మిగతా రేపటి సంచికలో





## అధ్వాన్నంగా పారిశుధ్యం

పెద్ద కొడపగల్ మండలంలోని వడ్లం గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామ ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపం, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో గ్రామంలో చెత్త పేరుకు పోయింది. గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే దారిలో తారు రోడ్డుపైనే పెద్ద చెత్త కుప్ప దర్శనమిస్తుంది. అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తాతో పాటు పలు కాలనీలలో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. దోమల బెడద అధికమైందని, మురికి నీటిలోనే ప్రయాణించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడదను నివారించాలని, చెత్తను శుభ్రం చేయించాలని, రోడ్డుపై మురికి నీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- పెద్దకొడపగల్(జనంసాక్షి)

# మాస్టర్‌ప్లాన్‌పై అభిప్రాయసేకరణ

- నెలాఖరులోగా సమావేశం నిర్వహించాలి.
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి
- వాణిజ్యభవనాల అనుమతి రుసుం విషయంలో నిర్లక్ష్యం వద్దు
- సుడా అధికారుల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు



కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):

సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన వైస్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ లతో కలిసి పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. కమర్షియల్ బిల్డింగ్ ల పర్మిషన్ల చార్జీల విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని దానివల్ల లక్షల రూపాయలు రెవెన్యూ కోల్పోతున్నామని వెంటనే నోటీసులు జారీచే యాలని నిర్ణయం తీసుకున్నారు. ఈనెల ఆఖరులోపల మంత్రుల సమయం తీసుకొని మాస్టర్ ప్లాన్ పరిధిలోని ప్రజా ప్రతినిధులతో అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి అభిప్రా య సేకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనులపై అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడమైనదని, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించడమైనదని, అక్యూపేషన్ సర్టిఫికేట్ తప్పని సరిగా తీసుకోవాలని లేకుంటే ఎటువంటి శాశ్వత వసతులు కల్పించరాదని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిపివో రవీందర్, చీఫ్ ప్లానింగ్ అధికారి కోటేశ్వర్, డిటిసిపి ఆంజనేయులు, ఈఈ యాదగిరి, డిఈ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెచ్చులూడిన నిర్లక్ష్యం

**సబ్‌స్టేషన్ గది పైకప్పుపెచ్చులు ఊడిపడి సిబ్బందికి గాయాలు.. అధికారుల పర్యవేక్షణకరువు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ప్రమాదం చోటుచేసుకుంది. సబ్ స్టేషన్ ఎస్ ఎస్ 1లో శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేసే సెంటర్లో కాంట్రాక్టు కారు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న శేఖర్ విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం గదిలోకి వెళ్లడంతో పెచ్చులూడి తలపై పడి రక్తస్రావం జరిగింది పెచ్చులు కొద్దిగా ఉండడంతో కొద్ది దెబ్బతో సరిపోయింది అదే ఎక్కువ శాతం పెచ్చులూడి ఉంటే ప్రాణాపాయం జరిగేది. సబ్ స్టేషన్ ను పరిశీలించవలసిన సంబంధిత అధికారులు వారి నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం జరిగిందనీ పలువురు పేర్కొంటున్నారు. అక్కడ విధులు నిర్వహించే ఉద్యోగులు కొందరు చెప్పిన సమాచారం ప్రకారం ఆ గది ఎప్పుడు నిర్మించిందోనని అది ఎప్పుడు కూలుతుందో తెలియదని, కూలడానికి సిద్ధంగా ఉందని ఈ విషయంపై విద్యుత్ అధికారులను వివరణ కోరెందుకు ప్రయత్నించాగా ఎవరు సరైన సమాధానం చెప్పలేదు.

## త్వరలో డిజిటల్ రేషన్ కార్డులు

- జారీకి సర్కార్ కసరత్తు
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిజిటల్ రేషన్ కార్డులను అందించనున్నదని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి మార్గం సుగమమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరణ చేపడుతారని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే అక్టోబర్ మాసాంతంలోగా అర్హుల జాబితాను ప్రకటించి లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలు రేషన్ కార్డులు పొందేందుకు అర్హులని, అలాగే వార్షికాదాయ పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడి భూమి ఉన్నవారు కూడా రేషన్ కార్డులకు అర్హులేనని ఆయన వివరించారు. ఎన్సీ సక్సేనా కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయcణ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## తాగునీటి సమస్యకు పరిష్కారం

**నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్ పర్సన్**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని 46,వ వార్డులో ప్రజల నీటి సమస్యను తీర్చడానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఎందుకు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి నూతన బోర్ వేయించారు.46వ వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. మంచినీటి సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,మున్సిపల్ కమిషనర్ సుజాత,వార్డ్ కౌన్సిలర్, కోయల్కర్ కన్నయ్య, పంపరి లత శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసులతో మమ అనిపిస్తారా!

**ఇనుముల అరెస్ట్ ఎప్పుడు?.. బీఆర్ఎస్ నాయకులు**




మంథని, (జనంసాక్షి ) :

మంథని నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడ్డ మంథని మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఆగడాలపై పోలీసులు కేసులు నమోదు చేయడం శుభపరిణామం. కానీ ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు అయిన ఏ1 ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేయకుండా రెండు కేసుల్లో ఏ2 గా ఉన్న రావికంటి సతీష్‌ను మాత్రమే రిమాండ్ చేయడం పట్ల మంథని ప్రజల్లో వ్యక్తం అవుతున్న పలు అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పోలీసులపైనా, ప్రభుత్వం పైనా ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మంథని లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కూడా అనేక మందిని బ్లాక్‌మెయిల్ చేసి అక్రమ వసూల్లకు పాల్పడటమే కాకుండా పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదైన ఇనుముల సతీష్‌ను వెనుకేసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఆయన అక్రమాలను గుర్తించిందని ఆశిస్తున్నాం. చీటర్ ఇనుముల సతీష్‌తో ఎప్పటికైనా తమ పార్టీకి ఇబ్బందే అని కేసుల పేరుతో బెదిరించి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి ఏ2 రావికంటి సతీష్‌ను బలిపశువును చేశారా? లేక నిజంగానే మంథని ప్రజలకు వసూల్‌రాజా ఇనుముల సతీష్ పీడను విరగడ చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నారా? అనేది స్పష్టం చేయాల్సిన బాధ్యత స్థానిక మంత్రిపై ఉందన్నారు.ఒకవైపు కేసులు నమోదు చేయించి, మరోవైపు అదే నిందితునితో మా నాయకునిపై ఆరోపణలు చేయిస్తూ అతన్ని అరెస్ట్ చేయకుండా తాత్సారం చేయడం వెనుక కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా ఏంటో ప్రజలు గమనించాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణం ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేసి విచారణ చేపట్టడంతో పాటు అతని వెనుక ఉన్న గ్యాంగ్ అందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, నాయకులు కాయితి సమ్మయ్య, వేల్పుల గట్టయ్య, మంతని లక్ష్మణ్, పెగడ శ్రీనివాస్, వేముల లక్ష్మయ్య, కొండ రవీందర్, మాచిడి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పేదలకు వరం

**కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



ఇబ్రహీంపట్నం (జనంసాక్షి):

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, యామపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,భర్తిపూర్, మూలరాంపూర్, ఏర్దనీడి,కేషపూర్, కోజన్ కొత్తూర్,ఇబ్రహీంపట్నం, కోమటికొండపూర్,వర్షకొండ, డబ్బా, ఎర్రపూర్, అమ్మక్కపేట్ గ్రామాలకు 62 మంది లబ్ధిదారులకు 62 లక్షల 7 వేల 192 రూపాయల విలువగల (6,207,192/-) కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల గ్రామలకు వెళ్లి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణి చేశారు.వారితోపాటు ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి , నేమూరి సత్యనారాయణ , జాజాల జగన్ , నోముల లక్ష్మారెడ్డి , ఎలేటి చిన్నారెడ్డి , గుంటి దేవన్న గారు,భోనగిరి భూమేష్ , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆందోళనకు పరిష్కారమే మందు

- ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ నక్క నవీన్

గాంధారి సెప్టెంబర్ 20 (జనంసాక్షి):

మానసిక ఆందోళనకు గురైనప్పుడు వెంటనే పరిష్కరించుకోవాలని ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ నక్క నవీన్ పిలుపునిచ్చారు.గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చదువుకునే వయసులో అనేక సమస్యలతో సతమతమవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటారని, సమస్యలు వచ్చిన వెంటనే తల్లిదండ్రులు లేదా గురువులకు చెప్పి పరిష్కరించుకోవాలని, ఆ సమస్యలను ఒక పేపర్ పై రాసుకోవాలని, ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ నక్క నవీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మానసిక ఆందోళనలు తక్షణ పరిష్కారం అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం అధ్యక్షుత వహించగా నక్క నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మానసిక ఆందోళనలు సహజంగా వస్తుంటాయని అలాంటప్పుడు మానసికంగా ఇబ్బందులు పడకుండా శారీరకంగా వ్యాయామం చేయడం, స్నేహితులతో సమస్యలను పంచుకోవడం చేయాలని సూచించారు.విద్యార్థులు ధైర్యంగా ఉంటూ ఇలాంటి పరిస్థితిలు రాకుండా తల్లి తండ్రులలో మనో ధైర్యం నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ కోఆర్డినేటర్ లోక శ్రీధర్, కళాశాల అధ్యాపకులు పాక రాజగోపాల్, ఎన్.లక్ష్మణ్, జెట్టి విజయ్ కుమార్, రమేష్, వెంకట స్వామి, సరిత, స్వప్న, రాజకుమార్, అంజలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది గణేష్, ఉదయ్ రాములు నక్క నవీన్ ను శాలువతో సత్కరించి మెమొంటోను బహుకరించారు.



## నీటిని భారీగా నిల్వ చేయడం వల్లే కాళేశ్వరంలో సమస్య

వచ్చాయని వారు పేర్కొన్నారు. వరద ఎక్కువగా వచ్చినప్పుడు గేట్లను ఎత్తకపోవడం వల్ల సమస్యలు వచ్చాయన్నారు. మోడల్ స్టడీస్ తర్వాత బఫెల్ బ్లాక్‌లో మార్పులు, సవరణలు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. బ్యారేజీల్లో సమస్యలు, మోడల్ స్టడీస్‌కు సంబంధం లేదని వివరించారు.నిబంధనల ప్రకారమే టీఎస్ ఈఆర్ఎల్ పని చేసిందని కమిషన్ ఎదుట ఇంజినీర్లు పేర్కొన్నారు. లొకేషన్, సీడీఓ అథారిటీ నివేదికల ఆధారంగా రీసెర్చ్ చేశామని, మొత్తం మూడు బ్యారేజీల్లో 2016 నుంచి 2023 వరకు రీసెర్చ్ టీం ఆధ్వర్యంలో మోడల్ స్టడీస్ జరిగినట్లు వివరించారు. కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకుతనకు తెలియదని రీసెర్చ్ చీఫ్ ఇంజినీర్ శ్రీదేవి సమాధానాలు ఇచ్చారు. కమిషన్ ఎదుట సమాధానం ఇచ్చే విధానం సరికాదని జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. పని చేసిన సమయంలో ఏమి గుర్తుకు ఉందో అదే చెప్పాలన్నారు. చాలా విషయాలు గుర్తుకు లేదు, మర్చిపోయానని శ్రీదేవి తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
21 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి

● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4 లక్షల 29 వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో 236 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన

ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి

సన్న రకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు

ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌళిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళికవసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదలు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ. కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. ఐ. విజయ్ కుమార్, డి.ఎం.ఓ. ఎం. ఏ. అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె. సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.డి. ఆసిఫ్ అన్వర్, ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె. ఎన్. రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి. ఓ. మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి..

● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, సెప్టెంబర్ 20 (జనంసాక్షి): స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి. బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి, వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రుణమాఫీ జరిగిన రైతులకు సదరు ఫలితం దక్కేలా రుణాలు రెన్యువల్ చేయడం, వరద బాధితులకు వస్తున్న సహాయ సొమ్ము లావాదేవీలు త్వరితగతిన పూర్తి చేయడంలో బ్యాంకర్ల పని తీరును కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంకర్ల సహకారంతో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందించామని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల గ్రౌండింగ్ విజయవంతంగా చేశామని, ప్రస్తుతం గ్రౌండ్ చేసిన యూనిట్లకు అవసరమైన సహాయ సహకారాలు, సలహాలు, ఆర్థిక అక్షరాస్యత అందించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్లు ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలతో బ్యాంకర్లు అవగాహన కార్యక్రమం చేపట్టి ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పన్నులు, వ్యాపారం నిర్వహణ, విస్తరణకు చేయాల్సిన కృషి, మొదలగు వాటిపై ట్రైయినర్లు వివరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో యువత, మహిళలు ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన మొదలగు పథకాల ద్వారా ప్రారంభించిన యూనిట్ల స్థితిగతుల సమీక్ష చేయాలని అన్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్న రైతులకు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించాలని అన్నారు. మండల సమాఖ్య సంఘాలతో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి రుణమాఫీకి సంబంధించి సాంకేతికత సమస్యలు ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను సంబంధిత బ్యాంకు మేనేజర్ లు అప్ డేట్ చేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు పంట రుణాలు జారీపై దృష్టి సారించాలని అన్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు సంపూర్ణంగా సహకరించాలని, ముద్ర రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రుణ పరిమితి పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ఎం లింగ స్వామి, యుబిఐ ఏజిఎం సుధాకర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి..

పంట కోత దశకు వచ్చిన నేటికీ ఎవరికి పంట సహాయము అందలేదు

రైతు భరోసాను అమలు చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అర్హత ఉన్న చాలామంది రైతులకు నేటికీ రుణమాఫీ కాక అధికారుల చుట్టూ, బ్యాంకులో చుట్టూ తిరిగి తిరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలులో మాత్రం ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మందికి పైగా రైతులకు రుణమాఫీ అందలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రుణాలు 31 వేల కోట్ల రూపాయలు రైతులకు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం17 వేల కోట్ల రూపాయలు మాఫీ చేశారని ఇంకా 14 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని, తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి, జిల్లా కలెక్టర్ ప్రయత్నించాలని ఆయన సూచించారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని, బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని, వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని, కుటుంబంలో ఎక్కువ ఉన్నారని, పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలతో లక్షలాది మందికి రుణమాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి రైతులను రుణ విముక్తులను చేయాలని సూచించారు. గత ప్రభుత్వము రైతుబంధు కింద పంట సహాయము అందిస్తే ఈ ప్రభుత్వము రైతు భరోసా కింద పంట సహాయము అందిస్తానని చెప్పి వాన కాలపు పంట కోత దశకు వచ్చిన నేటికీ ఎవరికి పంట సహాయము అందించలేదని ఇప్పటికైనా వెంటనే రైతు భరోసాను కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, కలుకూరు బిక్షపతి, సిలువేరు లాలయ్య, పత్తి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలి

**కూసుమంచి సెప్టెంబర్ 20 ( జనం సాక్షి ) :**



రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పాలేరు రిజర్వాయర్ కు వరద నీరు పోటెత్తి పాలేరు ఎడమ కాల్వ కు గండి పడి గత 15 రోజులుగా పొలాలకు సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాల్వ కు పడిన గండిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కలెక్టర్ ను ఆదేశించడంతో కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ శుక్రవారం రోజున గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించి పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరుఅందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ ల మేరకు పనులు చేయాల్సి ఉండగా, మూడు మీటర్ లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్ కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తామని ఆయన కలెక్టర్ కు తెలిపారు. పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్. వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు, డి రమేష్ రెడ్డి, స్థానిక రెవిన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

కాల్వ గండిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పంట పొలాలకు నీరందించండి

పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు పూర్తి చేసి నీళ్ళందించాలి

యుద్ధ ప్రాతిపదికన రాత్రి వరకు పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి

పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

# వైద్యం వికటించి మహిళ మృతి

**ఆసుపత్రి ఎదుట బాధిత బంధువుల ఆందోళన**



**మిర్యాలగూడ క్రైమ్, సెప్టెంబర్20, (జనంసాక్షి) :** వైద్యం వికటించి ఓ మహిళ మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండాకు చెందిన భూక్య మౌనిక (26)నిండు గర్భిణీ తో పట్టణంలో ఈనెల 14న శిరీష హాస్పిటల్ చేరింది. 15 తారీకు ఓ బిడ్డకు జన్మనిచ్చిన మౌనిక అదే సమయంలో బీపీ పెరగడం వల్ల అత్యవసర చికిత్స నిమిత్తం శిరీష హాస్పిటల్ వైద్యులు సమీపంలోని అపోలో హాస్పిటల్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మౌనిక మృతి చెందినట్లు బాదిత బంధువులు తెలిపారు. తమ బిడ్డ మరణానికి శిరీష హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యమే కారణమని డెలివరీ చేసే సమయంలో బీపీ పెరిగి ఆపరేషన్ వద్దు అంటూ తమ బిడ్డ మౌనిక పదే పదే చెప్పినప్పటికీ, నిర్లక్ష్యంగా ఏమి కాదులే ఇది సామాన్యమే అంటూ డెలివరీకి ఉపక్రమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మౌనిక ఆరోగ్యం ఒక్కసారిగా అనారోగ్యానికి గురి కావడంతో వైద్యురాలు తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరో హాస్పిటలకు తరలించిందన్నారు. అప్పటికే ఆలస్యం కావడంతో తమ బిడ్డ మౌనిక మృతి చెందింది అన్నారు. దీంతో బాధితురాలు బంధువులు పెద్ద ఎత్తున హాస్పిటల్ వద్ద బైఠాయించి రోడ్డుపై ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని వైద్యుల నుండి మరియు బాధిత బంధువుల నుండి అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య మౌనిక కుటుంబం గతంలోనే ఓ బిడ్డను కోల్పోయిందని, ఇప్పుడు తల్లిని కోల్పోవడం విషాదకరమని అక్కడికి వచ్చిన వారందరూ కన్నీరు మున్నీరుగా వినిపించడం దురదృష్టకరం. ఇటీవల వైద్యుల నిర్లక్ష్యంతో తరచుగా పలువురి ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళనకరంగా ఉందని, దీనిపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని కుప్పలు తెప్పలుగా వెలుస్తున్న హాస్పిటల్స్ పై, అర్హతలేని వైద్యులపై దృష్టి సారించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# అన్యాయంగా తొలగించారు, ఎలా బ్రతకాలి..?

- అన్ని అర్హతలు ఉన్నా తొలగించడం అన్యాయం
- ఇ ఎం ఆర్ ఎస్ ఎన్ ఇ ఎస్ టి ఎస్ నిబంధనల మేరకే తన నియామకం
- వర్కింగ్ లో ఉన్న పోస్ట్ లో వేరే వారిని నియమించడం అన్యాయం
- విలేకరుల సమావేశంలో కన్నీరు మున్నీరైన బాధిత హిందీ పండిత్ ప్రేమ్ లాల్




**టేకులపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** టేకులపల్లి మండలం ఏకలవ్య మోడల్ స్కూల్లో హిందీటీచర్గా పనిచేస్తున్న తనను అన్యాయంగా తొలగించారని, తనకు మరొక జీవనాధారం లేదని, తన కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని బాధిత హిందీ టీచర్, సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన వాంకుడోత్ ప్రేమ్ లాల్ ఆవేదన వ్యక్తం చేసాడు. శుక్రవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రేమ్ లాల్ మాట్లాడుతూ హిందీ పండిత్, బీ ఏ హిందీ, ఎం ఏ హిందీ పూర్తి చేసిన తాను2019 నుంచి16 సెప్టెంబర్ 2013 వరకు దమ్మపేటలోని గిరిజన బాలుర రెసి డెన్సియల్ కాలేజీలో టీజీటీ హిందీ టీచర్ గా అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేశానని తెలిపాడు. 17.09.2023 లో టేకులపల్లి మండలం ఏకలవ్యలో టీజీటీ హిందీ టీచర్ గా జాయిన్ అయ్యానని తెలిపారు. ఇక్కడ రెండు పోస్టులు కాగా అప్పటికే తనతోపాటు కల్పన అనే మేడం టీజీటీ హిందీ టీచర్ గా ఉన్నారని తెలిపాడు. ఇది ఇలా ఉండగా 2024-25 ఈ విద్యా సంవత్సరం జులై నెలలో రెగ్యులర్ టీజీటీ హిందీ టీచర్ ఒకరు రావడంతో ఉన్న ఇద్దరు ఔట్సోర్సింగ్ టీజీటీ హిందీ టీచర్లలో ఒకరిని తీసివేయాల్సిన పరిస్థితిలో తనతో పాటు మరో ఔట్సోర్సింగ్ టీచర్ ఐన కల్పన ఇద్దరికీ డెమో టెస్ట్ పెట్టారని, ఇద్దరి సర్టిఫికెట్స్ పరిశీలించారని, టీచింగ్ నైపుణ్యం, విద్యార్హతలు, డెమో టెస్ట్ లో ప్రతిభ అన్నింటినీ పరిశీలించి నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ ఇ ఎస్ టి ఎస్) నిబంధనల మేరకే తనను సెలెక్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నాడు. జులై నెల నుంచి పనిచేస్తున్న తరుణంలో కల్పన మేడం ను తాను పని చేస్తున్న పోస్ట్ లో టీజీటీ హిందీ టీచర్ గా నియమిస్తూ 30.08.2024 న భద్రాచలం ఐ టీ డీ ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె సెప్టెంబర్ 12 న టీజీటీ హిందీ టీచర్ గా జాయిన్ అయ్యారని, సెప్టెంబర్ 11 వరకు తాను పని చేశానని, ఆమె జాయిన్ కావడంతో తనను వద్దన్నారని తెలిపాడు. తాను వర్కింగ్ లో ఉండగా తొలగించడం, వేరే వారిని నియమించడం నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ ఇ ఎస్ టి ఎస్) నిబంధనలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ ఎం ఆర్ ఎస్ గురుకుల కార్యదర్శి, రీజినల్ కో ఆర్డినేటర్ ల దృష్టికి తన సమస్యను తీసుకెళ్లినట్లు చెప్పాడు. తనకు జరిగిన అన్యాయం విషయం లో న్యాయం చేయాలని ఐ టీ డి ఏ పీ ఓ ని స్వయంగా కలిసి వేడుకున్నా పుట్టుకతో వికలాంగుడనైన తనను చూసి కూడా కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ ఉద్యోగం పైనే తన ఆధారమని అన్యాయంగా తనను ఉద్యోగం నుంచి తీసివేయడం వల్ల భార్య,ఇద్దరు పిల్లల పోషణ భారంగా మారుతుందని కన్నీటి పర్యంతమయ్యాడు. జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, పీ ఓ, ఈ ఎం ఆర్ ఎస్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసాడు.

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో..

# రైతులకు నిరంధిస్తాం

- రైతులు అధైర్య పడొద్దు
- మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అండగా ఉంటారు
- అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ,జనంసాక్షి:** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎడమ కాలువ కట్ట తేగి పంట పొలాలకు నీటి ఎద్దడి రావడంతో అనంతగిరి మండల పరిధిలోని రైతాంగానికి నిరందించేందుకు వారు కాంగ్రెస్ నాయకులతో కలిసి కాలువ కట్ట నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశానుసారం రైతులను ఆదుకునేందుకు ఎడమ కాలువ నుంచి వెళ్లే 14బి కొత్తగూడెం పాలవరం మేజర్ కాలువకు ప్రత్యామ్నాయ పరిశీలన చేశామని వారు అన్నారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 14బి కొత్తగూడెం,పాలవరం మేజర్ కాల్వ కింద వేల ఎకరాలకు నీరు అందించి రైతులను ఆదుకునే విధంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వారు తెలిపారు.14బి పాలవరం మేజర్ కాల్వ వద్ద అడ్డుకట్ట వేసి రైతులకు రెండు రోజుల్లో నీరు అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారు**



బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసే విమర్శలు మానుకోవాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని,2 లక్షల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని,బిఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రెండు లక్షల రుణమాఫీ చేయలేకపోయిందని వారు గుర్తు చేశారు.కష్టకాలంలో రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,దేగ కొండయ్య,జొన్నలగడ్డ కోటేశ్వరావు,బాబునాయక్,గుర్రం వెంకట్ రెడ్డి,ముత్తినేని కోటేశ్వరావు,గునుకుల స్వరూపారెడ్డి,ధరావత్ సైదులు, హనుమంతు వెంకటేశ్వర్లు,వీరయ్య,రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా 84వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్

- 1350 పాయింట్లపైగా జంప్..!

**ముంబై, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డులు సృష్టించాయి. సెన్సెక్స్ తొలిసారిగా 84వేల మార్క్‌ని దాటింది. నిఫ్టీ సైతం 25,800 పాయింట్ల ట్రేడయ్యింది. చివరకు రికార్డు స్థాయిలోనే ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 1359 పాయింట్లు, నిఫ్టీ 375 పాయింట్లకుపైగా లాభపడి తొలిసారిగా గరిష్ఠ స్థాయిలో ముగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నాలుగు సంవత్సరాల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో మార్కెట్లకు కొత్త ఊపినిచ్చినట్లయ్యింది. ఈ క్రమంలో గురువారం అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్లు తొలిసారిగా కొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,603.04 వద్ద భారీ లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత పెరుగుతూ



మధ్యాహ్నం వరకు తొలిసారిగా 84వేల మార్క్‌ను దాటింది.

అదే ఊపును కొనసాగిస్తూ తొలిసారిగా రికార్డు స్థాయిలో 84,694.46 పాయింట్లను తాకింది. చివరకు 1,359.52 పాయింట్ల లాభంతో 84,544.31 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 25,525.95 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 25,426.60 పాయింట్ల కనిష్ఠానికి చేరి.. 25,849.25 గరిష్ఠానికి చేరింది. ఈ స్థాయికి నిఫ్టీ చేరుకోవడం ఇదే తొలిసారి. చివరకు 375.15 పాయింట్ల లాభంతో 25,790.95 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2,346 షేర్లు పురోగమించగా.. 1,434 షేర్లు పతనమయ్యాయి. ఇక ఆటో, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, ఎఫ్ఎంసీజీ, పవర్, టెలికాం, మెటల్, రియల్టీ ఒకశాతం నుంచి మూడుశాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టీ, అత్యధికంగా లాభపడ్డాయి. గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, ఇండస్ఇండ్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒకశాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి.

## విపణి

# మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బెటాలియన్ బ్లాక్..!



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ 350 మోటారు సైకిళ్లను విస్తరిస్తోంది. తాజాగా రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ 350 'బెటాలియన్ బ్లాక్' మోటారు సైకిల్‌ను శుక్రవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.1,74,730 పలుకుతుంది. ఐకానిక్ మోడల్ మోటారు సైకిల్ పలు మార్పులతో వస్తోంది.

వింటేజ్ డిజైన్ క్యూస్, బెటాలియన్ బ్లాక్ ఎడిషన్ మోటారు సైకిళ్లు పాత మోడల్ బైక్స్ నుంచి బెంచ్ సీట్, హ్యాండ్ పెయింటెడ్ గోల్డ్ పిన్ స్ట్రైప్స్, ట్యాంక్ అండ్ సైడ్ ప్యానెల్స్ మీద 3డీ బ్యాడ్జెస్ వంటి పలు రెట్రో ఫీచర్లను తీసుకొస్తోంది రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 బెటాలియన్ బ్లాక్ మోటారు సైకిల్. స్పోక్ వీల్స్‌తోపాటు క్రోమ్ రిమ్స్, బ్లాక్ మిర్రర్స్, ఓల్డ్ లైసెన్స్ ప్లేట్, టెయిల్ లాంప్ రిమినిస్కెంట్ వంటి ఫీచర్లు జత చేశారు.

జే-ప్లాట్ ఫామ్ పై రూపుదిద్దుకున్న 349సీసీ సింగిల్ సిలిండర్, ఎయిర్ కూల్డ్ మోటారు కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 20.2 హెచ్పీ విద్యుత్, 27 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ ఉంటది. సేఫ్టీని పెంపొందించే సింగిల్ చానెల్ ఏబీఎస్‌తో కూడిన 300 ఎంఎం ఫ్రంట్ డిస్క్, 153 ఎంఎం రేర్ డ్రమ్ బ్రేక్స్ ఉంటాయి. ఇక మిలిటరీ వేరియంట్ బెటాలియన్ బ్లాక్ ఎడిషన్, బ్లాక్ గోల్డ్ స్టాండర్డ్ వేరియంట్లలో లభిస్తుందీ రాయల్ ఎన్ ఫీల్డ్ 'బెటాలియన్ బ్లాక్' మోటారు సైకిల్. ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ బ్లాక్ బెటాలియన్ ఆవిష్కరించడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹97,500

# ముత్పూర్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిలెన్స్ అవగాహన



**షాద్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఆగస్టు 16 నుండి నవంబర్ 15, 2024 వరకు జాతీయ విజిలెన్స్ అవగాహన ప్రచారంలో భాగంగా, బ్యాంక్ ఆఫ్ ఇండియా షాద్ నగర్ శాఖ 'సత్యానిష్ఠ కీ సంస్కృతి సే రాష్ట్ర కీ సామృద్ధి' (దేశ సంపద కోసం సమగ్రత సంస్కృతి) అనే ఇతివృత్తాన్ని ప్రోత్సహించడంలో చురుకైన చర్య తీసుకుంది. ఈ శాఖ సెప్టెంబర్ 19, 2024న కొందూర్ మండలంలోని ముత్పూర్ గ్రామంలో విజిలెన్స్ అవగాహన సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం వ్యక్తిగత, వృత్తిపరమైన రంగాలలో సమగ్రత, నైతిక పద్ధతుల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సమాజం చురుకుగా పాల్గొనడం, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడంలో సమిష్టి బాధ్యతను తెలియజేసింది. బ్యాంకు అధికారులు జాతీయ అభివృద్ధిపై అవినీతి హానికరమైన ప్రభావాలను వివరించారు. నైతిక ప్రమాణాలను సమర్థించడంలో వ్యక్తుల పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు . ఇంటరాక్టివ్ సెషన్లు, చర్చల ద్వారా హాజరైన వారిని తమ అభిప్రాయాలను పంచుకోవడానికి, వారి రోజువారీ జీవితంలో సమగ్రత యొక్క ఆచరణాత్మక చిక్కులను అర్థం చేసుకోవడానికి ప్రోత్సహించాలని సూచించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా షాద్ నగర్ శాఖ ఈ చొరవ పారదర్శకత, జవాబుదారీతన సంస్కృతిని పెంపొందించడంలో ఆర్థిక సంస్థల నిబద్ధతకు ఉదాహరణగా నిలుస్తుంది. ముత్పూర్ గ్రామంలో జరిగిన విజిలెన్స్ అవగాహన సమావేశం సమాజ వికాసానికి, సమగ్రతతో కూడిన సంపన్న దేశాన్ని నిర్మించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేయనుందని నిర్వాహకులు తెలిపారు.

# ఆ కంపెనీపై అదానీ కన్ను..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** కీలకమైన మౌలిక సదుపాయాల రంగంలో ఇప్పటికే అదానీ అనేక పెట్టుబడులను కలిగి ఉన్నారు. పవర్, గ్యాస్, ట్రాన్స్ మిషన్, గ్రీన్ ఎనర్జీ, రియల్టీ, పోర్ట్స్, ఎయిర్ పోర్ట్స్, డేటా సెంటర్లు, సిమెంట్స్, సెమీకండక్టర్స్ వంటి అనేక రంగాల్లో ఇప్పటికే తన వ్యాపార సామ్రాజ్యాన్ని సుస్థిర పరచుకుంటున్నరు. ఇతర దేశాల్లో ఉన్న వ్యాపారాలు అక్కడి ఆర్థిక అస్థిరతల కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అదానీ తన షాపింగ్ దూకుడు మాత్రం ఎక్కడా తగ్గించటం లేదని మరో సారి రుజువవుతోంది. నేడు స్టాక్ మార్కెట్ల ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో ఐటీడీ సిమెంటేషన్ ఇండియా కంపెనీ షేర్లు ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఏకంగా 20 శాతం అప్పర్ సర్క్యూట్ తాకాయి. అయితే ఈ భారీ జంప్ వెనుక పెద్ద ప్లానింగ్ ఉందని తెలుస్తోంది. ప్రముఖ వ్యాపారవేత్త, భారతీయ బిలియనీర్ గౌతమ్ అదానీ ఈ కంపెనీ ప్రమోటర్లకు చెందిన 46.64 శాతం వాటాను కొనుగోలు చేయడానికి అదానీ గ్రూప్ అతిపెద్ద పోటీదారుగా అవతరించిందని నివేదికలు వెల్లడించాయి. వార్త మార్కెట్లోకి రావటంతో ఇన్వెస్టర్లు కంపెనీ షేర్లను సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు.

20 శాతం పెరుగుదలను చూసిన తర్వాత నేడు ఐటీడీ సిమెంటేషన్ కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.565.60 ధర వద్ద ప్రయాణాన్ని ముగించాయి. అయితే ఉదయం స్టాక్ ధర రూ.523 వద్ద ప్రారంభమైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దీనికి సంబంధించిన చర్చలు జూలై నుంచి కొనసాగుతున్నాయి. ఇటాలియన్ థాయ్ డెవలపర్ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ ఐటీడీ సిమెంటేషన్‌లో తన యాజమాన్య వాటాను విక్రయించడం గురించి చర్చలు జరుగుతుండగా వాటిని గౌతమ్ అదానీ గ్రూప్ దక్కించుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు వెల్లడైంది. ఇది కంపెనీ షేర్లను వేగంగా పెంచుతోంది. ప్రస్తుతం మొత్తం ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని తెలుస్తోంది. అయితే వారం ప్రారంభంలో వాటా కొనుగోలుపై ఇరు పార్టీలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రూ.5,888.57 కోట్లతో వాటాను కొనుగోలు చేసేందుకు వీరిద్దరి మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి.

## జాతీయం అంతర్జాతీయం

# ఇజ్రాయెల్‌పై 140 మిస్సైల్స్‌తో హిజ్బుల్లా దాడి..!


**లెబనాన్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. లెబనాన్ మద్దతుగల హిజ్బుల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై మూడు వరుస దాడులకు పాల్పడింది. ఈ మూడు దాడుల్లో హిజ్బుల్లా ఉగ్రవాదాలు దాదాపు 140 మిస్సైల్‌ని ప్రయోగించారు. అయితే, దాడుల్లో ఎంత వరకు నష్టం జరిగిందన్న వివరాలు తెలియరాలేదు. అయితే, పేజర్లు, వైర్‌లెస్ వాకిటాకి తదితర వస్తువుల కారణంగా పేలుళ్లు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో జనం ప్రాణాలు కోల్పోగా.. వేలాది మంది జనం తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఇజ్రాయెల్ ప్రమేయం ఉందని ఆరోపణలున్నాయి.

ఈ క్రమంలోనే ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా దాడులకు పాల్పడినట్లు తెలుస్తున్నది. హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్ వైపు దూసుకెళ్లాల్సిన వందలాది రాకెట్ లాంచర్ బారెల్స్ని ఫైటర్‌జెట్‌లు బాంబులు వేసి ధ్వంసం చేసినట్లు సైన్యం పేర్కొంది. మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు సుమారు వెయ్యి బారెల్స్‌తో సుమారు వంద రాకెట్ లాంచర్స్‌పై ఫైటర్ జెట్లు దాడి చేశాయని ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయెల్‌ను కాపాడుకునేందుకు హిజ్బుల్లా గ్రూప్‌తో పాటు మౌలిక సదుపాయాలను నాశనం చేసేందుకు దాడులు కొనసాగిస్తామని ఐడీఎఫ్ స్పష్టం చేసింది.

# ఆఖరికి పాకిస్తాన్ దగ్గరా అణ్వస్త్రాలున్నాయ్..

- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఈ ప్రపంచానికి అతిపెద్ద ముప్పు అణ్వస్త్రాలని అమెరికా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అందరూ భూతాపం, పర్యావరణం గురించి మాట్లాడుతుంటారని.. తాను మాత్రం ప్రపంచ దేశాల దగ్గర ఉన్న అణ్వాయుధాలే పెను విపత్తుగా భావిస్తానని చెప్పారు. ఆఖరికి పాకిస్థాన్ కూడా అణ్వాయుధాలను అందిపుచ్చుకున్నదని ఆ దేశాని చులకన చేస్తూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిషిగావ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మానవాళికి పెను విపత్తును తెచ్చిపెట్టే అణ్వస్త్రాలపై తానే స్వయంగా నిఘా ఉంచే వాడినని.. ప్రస్తుతం పరిస్థితి మారిపోయిందని అన్నారు. ఇప్పుడు పాకిస్థాన్ కూడా తన అణ్వాయుధాలను పెంచుకునే పరిస్థితికి వచ్చిందని



వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రపంచ దేశాలు పాకిస్థాన్ దగ్గర ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

2023 సెప్టెంబర్ నాటికి పాకిస్థాన్ దగ్గర 170 వరకు అణు వార్ హెడ్స్ ఉన్నాయని తేలింది. ఆ సంఖ్యను 2025 నాటికి 200కి చేర్చడమే లక్ష్యంగా ఆ దేశ అణు శాస్త్రవేత్తలు పని చేస్తున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ ఎన్నడూ తన న్యూక్లియర్ ప్రోగ్రామ్ గురించి వాస్తవాలు చెప్పలేదు. అందుకే పాకిస్థాన్ దగ్గర ఎన్ని అణ్వాయుధాలు ఉంటాయన్న విషయంలో నిర్ధారణ లేనప్పటికీ.. ఆ దేశం సిద్ధం చేస్తున్న లాంచ్ పాడ్స్ ఆధారంగా వాటిని లెక్కగట్టినట్లు అమెరికా అణు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అదేవిధంగా పాకిస్థాన్ దగ్గర అణ్వస్త్రాలను విడుదల చేయడానికి అనువైన యుద్ధ విమానాలు 36 ఉన్నాయని, ఉపరితలం నుంచి లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ మిసైల్ వ్యవస్థలు ఆరు వరకు ఉన్నాయని న్యూక్లియర్ కాలమ్ తెలిపింది. ఇంకా షార్ట్ రేంజ్ మిసైల్స్ అబ్దాలి, ఘజ్నావి, షాహీన్, నాసర్‌తోపాటు మీడియం రేంజ్ ఘోరీ, షాహీన్-2 లాంటి వ్యవస్థలు కూడా అందుబాటులో ఉన్నాయి.

# తిరుమలలో ముందునుంచీ అపచారమే

- కళాశాలల్లో పద్మావతీ శ్రీనివాసుల ఫొటోల తొలగింపు
- కార్మిక శాఖ సహాయ మంత్రి శోభాకరంద్లాజే విమర్శలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్20 (జనంసాక్షి) :** తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వివాదం వేళ కార్మిక శాఖ సహాయ మంత్రి శోభాకరంద్లాజే ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. తిరుమలకు చెందిన కళాశాలల్లో పద్మావతీ శ్రీనివాసుల ఫొటోలను తొలగించాలని, హిందూయేతర గుర్తులను సప్తగిరులపై ఏర్పాటు చేయాలని జగన్ అండ్ కో చూసింది. హిందువులు కానివారిని బోర్డ్ ఛైర్మన్‌గా నియమించింది. జంతువుల కొవ్వులను పవిత్ర ప్రసాదంలో కలిపింది. వెంకటేశ్వరస్వామి.. మా చుట్టూ జరుగుతున్న ఈ హిందూ వ్యతిరేక రాజకీయాలకు మమ్మల్ని క్షమించు అని ఘాటుగా ఎక్స్‌లో పోస్టు చేశారు. లడ్డూలో కల్తీ ఆరోపణలపై దర్యాప్తు అవసరమని కేంద్ర ఆహారశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన అంశం చాలా తీవ్రమైంది. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి.. దోషులుగా తేలిన వారిని శిక్షించాలని ఆయన ఓ ఆంగ్ల వార్తా సంస్థ వద్ద వ్యాఖ్యానించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూల తయారీకి సరఫరా చేసిన

నెయ్యిలో ఫిష్ ఆయిల్(చేపనూనె)తోపాటు గొడ్డు, పందికొవ్వు నుంచి తీసిన నూనెలు కలిపినట్లు తేలిందని తెదేపా అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి గురువారం చెప్పారు. గుజరాత్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత ల్యాబొరేటరీ ఎన్‌డీడీబీ కాఫ్ ల్యాబ్ నుంచి వచ్చిన ఫలితాలే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. 'ఇది కోట్లాది శ్రీవారి భక్తుల మనోభావాల్ని దెబ్బతీయడం కాదా? గోవిందుడితో పెట్టుకున్నవారు సర్వనాశనమైపోతారు' అని ధ్వజమెత్తారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదంలో నాణ్యత లేని నెయ్యి వాడారనేది వాస్తవమేనని.. తిరుపతిలో తితిదే మాజీ పాలకమండలి సభ్యుడు ఓవీ రమణ బాంబు పేల్చారు. నెయ్యి టెండర్ అప్పజెప్పిన ఆల్ఫా సంస్థ రకరకాల కెమికల్స్ ద్వారా తయారుచేసిన నెయ్యిని సరఫరా చేసిందని తెలిపారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తీవ్రంగా స్పందించారు. వైకాపా హయాంలో తిరుమల లడ్డూలో అపవిత్రమైన కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు.

# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'

- ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన
- ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం
- గత ప్రభుత్వానికి..మాకు తేడా చూడండి
- జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు
- కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి



**ఒంగోలు, సెప్టెంబర్20 (జనంసాక్షి) :** ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు.మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు. పేదల పట్ల ఉదారంగా ఉంటా.. అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను. జగన్ శిష్యులు కొందరికి ప్రభుత్వం అంటే లెక్కలేనితనం ఉంది. ఎదురుదాడి చేస్తే భయపడతారనుకుంటున్నారు. ఎదురుదాడి చేస్తే భయపడను.. తాటతీస్తాఅని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కాన్వాయ్‌పై దాడి

- కాల్పుల్లో గాయపడిన కార్యకర్త

**ఛండీఘర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. కల్కా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రదీప్ చౌదరి కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. కాల్పులకు తెగబడ్డారు. రాయపూర్ రానీ ప్రాంతంలోని భరౌలి గ్రామంలో ఈ దాడి జరిగింది. ఈ సమయంలో బైక్‌పై ఉన్న చౌదరి మద్దతుదారుడికి రెండు బుల్లెట్లు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కాన్వాయ్‌లోని ఆ వ్యక్తిని గోల్డీ ఖేరిగా గుర్తించారు.

కల్కా నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రదీప్ చౌదరి ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన కాన్వాయ్ వెళు ండగా కాల్పులు ఘటన చోటుచేసుకోవడంతో ఘటనా ప్రాంతంలో ఒక్కసారిగా తొక్కిసలాట పరిస్థితి నెలకొంది. వెంటనే అంబులెన్స్ రప్పించి బుల్లెట్ గాయమైన గోల్డీ ఖేరిని ఆసుపత్రికి తరలించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
21 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసింది..

- గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే కేటాయించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**ములకలపల్లి, సెప్టెంబరు 20 జనంసాక్షి :**
ప్రభుత్వం గ్రామపంచాయతీలకు తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో పూసుగూడెం పార్టీ శాఖ మహాసభలో అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెలవెల పోతున్నాయని, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు సబ్సిడీ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే పురుగు మందుల షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు ఊకంటి రవికుమార్, మాలోతు రావూజా, పొడియం వెంకటేశ్వర్లు, భూక్యా సామిని, సీతారాములు, లాలు, రంగా, భూక్యా శ్రీదేవి, శ్రీరాములు రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల "వేగుచుక్క" జార్జిరెడ్డి

### 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభని జయప్రదం చేయండి: పి.డి.ఎస్.యు

**భద్రాచలం సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
ఈనెల 30న మన యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురు ను ధార పోశారని గుర్తు చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు. ఆలం సంజు,కేసరి సాయి ,ప్రవీణ్ ,ఇర్ఫా బాలు , భవాని, శ్రీహజ , వైష్ణవి ,నవ్య ,శైలజ.తదితరులు పాల్గొన్నారు.




## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**వేములపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను వేములపల్లి ఎస్ఐ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ ,లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడాలో ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీయడానికి నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. బాలురులకు అండర్ 14 అండర్ 17 విభాగాల్లో ఖో ఖో, కబడ్డీ, ఇతర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండిగెలుపు ఓటము లనుసమానంగా స్వీకరించాలన్నారు.సామర్థ్యాలను మెరుగు పరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. పోటీల్లో పాల్గనేందుకు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, రమేష్, లక్ష్మణ్ నాయక్ ,సత్యనారాయణ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుజాత, కేజీబీవీ ఎస్ఓ వసంత, పిడి లు దేవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గులపల్లి మండలంలో :**
క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడాల్లో పాల్గొని గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని మాడ్గులపల్లి ఎస్ఐ శోభన్ బాబు అన్నారు. మండలకేంద్రంలోని ప్రయివేటు పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అండర్ 14 అండర్ 17 విభాగాల్లో బాలురకు కబడ్డీ కోకో ఫోటోలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈజీ మనీతో 25 లక్షలకు కుచ్చుటోపి

- ఆన్లైన్ మోసానికి 400 మంది బాధితుల బలి..
- లక్షల రూపాయలతో వసూళ్ల పర్వం
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కోసం వెళ్లిన బాధితులు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 ( జనంసాక్షి):**
నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఓ ఆన్లైన్ యాప్ వలలో చిక్కి సుమారు 400 మంది మోసపోయిన సంఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఐఏఎస్ యాప్ ద్వారా వేలు లక్షలు సంపాదించవచ్చని కొందరు కేటుగాళ్లు అమాయకులను బురిడీ కొట్టించారు. రీల్స్ కి లైక్ చేస్తే చాలు డబ్బులు మీ వాలెట్లో జమ అవుతాయని ఆశ చూపించారు. ముందుగా డిపాజిట్ చేసిన డబ్బును పట్టి టాస్కులు ఇచ్చి వారి వాలెట్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్ పంపిస్తారు. పి వన్ కేటగిరీలో 2100 ఐఏఎస్ యాప్ లో డిపాజిట్ చేస్తే రోజుకు ఐదు రియల్స్ పంపి ఒక్కోరీలు కి లైక్ కొట్టడం ద్వారా 15 చొప్పున 75 రూపాయలు వాలెట్లో జమ అయినట్లు చూపుతారు. పి టు కేటగిరిలో 5500 డిపాజిట్ చేస్తే రోజుకి 10 రూల్స్ పంపి రీల్ కి 20 రూపాయల చొప్పున 200 వాలెట్లో జమ అయినట్లు చూపుతారు. పి3 స్టేజ్లో 18,300 డిపాజిట్ చేస్తే 15 టాస్కులు ఇచ్చి ఒక్కో దానికి 44 రూపాయల చొప్పున 660 రూపాయలు జమ అయినట్లు చూపుతారు. ఇలా లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో ఆశావహులు డిపాజిట్లు చేసి వారు పంపిన రిల్స్ కి లైక్లు కొడుతూ వస్తున్నారు. తీరా 10 రోజులుగా యాప్ పనిచేయక పోవడం కార్యాలయానికి తాళం వేయడంతో డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు. ఇప్పటివరకు సుమారు 400 మంది నుండి 25 లక్షల రూపాయల వరకు వసూలు చేసి ఊడాయించినట్లు తెలుస్తుంది. మోసపోయిన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినట్లు సమాచారం.

# గ్రామపంచాయతీలలో కార్యదర్శుల తీరు బేజారు

- విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి వచ్చామా వెళ్ళామా అంతే
- గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించని కార్యదర్శులు
- ఫిర్యాదు వస్తే తప్ప ఇండ్ల మరియు వెంచర్ల పర్మిషన్లు గుర్తుకు రాని వైనం
- గ్రామపంచాయతీ కార్యదర్శుల వల్ల పంచాయతీ ఆదాయానికి భారీగా గండి
- ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకే విధులు




**మర్రిగూడ, సెప్టెంబర్ 20,(జనంసాక్షి) :**
గ్రామపంచాయతీ కార్యదర్శుల తీరు బేజారు, మర్రిగూడ మండలంలోని కొంతమంది కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండల వ్యాప్తంగా చర్చకు దారి తీస్తుంది, వచ్చామా వెళ్ళామా అంతే సంగతులు గ్రామాలలో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్ల పర్మిషన్ విషయంలో గానీ వెంచర్ల పర్మిషన్ల విషయంలో కూడా కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు, కనీసం క్షేత్రస్థాయిలో కూడా తిరగకుండా గ్రామంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు, పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్ల విషయంలో గానీ వెంచర్ల విషయంలో గాని పట్టించుకోవడం మానేశారు, ఎవరన్నా వెళ్లి ఫిర్యాదు చేస్తే తప్ప క్షేత్రస్థాయిలో కార్యదర్శులు తిరిగి ఆ పనిని ఆపలేకపోతున్నారు, ఫిర్యాదులు వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు, మాకెందుకులే అని నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు, దీనివల్ల గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని భారీగా కోల్పోతున్నారు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకే విధులకు హాజరై ఇంటికి వెళ్ళిపోతున్నారు, పై అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే పంచాయతీ కార్యదర్శులు సరిగా పనిచేయడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి, ఈ విధంగా చేస్తే ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మండల ప్రజలు అనుకుంటున్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో క్షేత్రస్థాయి లో తిరిగి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఆపాలని ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు ఉన్న వాటినే కొనసాగించాలని లేని వాటిని తక్షణమే నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### బీభత్సం సృష్టిస్తున్న

# పల్సర్ బైక్ చైన్ స్నాచర్లు



- బరి తెగించిన చైన్ స్నాచర్లు , భార్య భర్తలపై దాడి బంగారు గొలుసు చోరీ
- మరో గొలుసు కోసం కిందపడ్డ దంపతులపై దాడి
- గంట వ్యవధిలో మూడు చోట్ల దోపిడీ



**పెనుబల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
పల్సర్ బైక్ పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనం పై వెళుతున్న భార్య భర్త పై దాడి చేసి భార్య మెడలోబంగారు గొలుసు దొంగిలించిన సంఘటన శుక్రవారం పెనుబల్లి మండలంకుప్పెన కుంట్ల గ్రామంలో జరిగింది,ఇదే వ్యక్తులు గంటవ్యవదిలో మూడు చోట్ల చైన్ స్నాచింగ్ కు పాల్బడి బీభత్సం సృష్టించారు,బాధితుల కథనం ప్రకారం కల్లూరు మండలంనారాయణపురం గ్రామానికిచెందిన దంపతులు కాకిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, పద్మాలక్ష్మి శుక్రవారంమధిర మండలం సిరిపురంలొ ఉంటున్న తమ కూతురు వద్దనుండి ద్విచక్రవాహన%శీ% పైతిరిగి వస్తున్నారు , మార్గ మధ్యలో కృష్ణా జిల్లా తిరువూరు లొ వీరి వాహనాన్ని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్ వాహన పై మావెనకాలే వచ్చారాని తెలిపారు,మార్గమధ్యలో పెనుబల్లి మండలం పాత కుప్పెన కుంట గ్రామసమీపనా మా పై దాడిగి పాల్బడి బలవంతంగా మేడలోని బంగారు గోలుసును లాక్కొన్నారని తెలిపారు,ఈ క్రమంలో కింద పడి పోయామని, మరోగొలుసు తెంపే క్రమంలో మాపై దాడి చేస్తుండగా సమీపంలో ఉన్న వ్యక్తులు రావడంతో పారిపోయారని దంపతులు తెలిపారు, పారిపోయిన వ్యక్తులు మార్గ మధ్యలో కారాయి గూడెం గ్రామానికి చెందిన మోదుగు కుమారి అనే మహిళ తన పొలానికి వెళుతుండగా ఆమె మేడలోని గొలుసును లాక్కొని వెళ్లారు, సమాచారం తెలుసు కొన్న సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య, ఎస్ ఐ కె. వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ట్రాక్టరే దిక్కు

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు
- రెండు గంటల పైగా దిక్కుతోచని పరిస్థితిలో మృతుడి భార్య



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
మృతదేహాన్ని తీసుకెళ్లడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ దిక్కయింది. ఈ సంఘటన ఆళ్లపల్లి మండలం ఉమ్మడి మర్కోడు గ్రామపంచాయతీ, అడవిరామవరం( గోత్తి కోయ గుంపు) గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మడకం ఉంగయ్య(52) కి గత నాలుగు రోజులకు జ్వరం రావడంతో హుటాహుటిన 15 కిలోమీటర్లు అడవి బాటన ద్విచక్ర వాహనంపై మర్కోడు గ్రామానికి చేరుకొని 108కు సమాచారం ఇచ్చారు. అక్కడినుండి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు . రెండు రోజులు చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో ఎంజీఎం కు రిఫర్ చేశారు. దీంతో వారికి ఏం చేయాలో అర్థం కాలేని పరిస్థితిలో ఆటోలో తమ గ్రామానికి వెళ్దామని బయలుదేరారు. మార్గం మధ్యలోనే ఉంగయ్య మృతి చెందాడు. దీంతో మర్కోడు గ్రామానికి చేరుకొని ఆటో డ్రైవర్ సాయంతో తన భార్య ఉంగమ్మ మర్కోడు గ్రామపంచాయతీ బల్ల మీద భర్త మృతదేహాన్ని ఉంచారు. రెండు గంటల వరకు ఏం చేయాలో అర్థం కాకపోవడంతో గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం తెలియపరచడంతో మృతదేహాన్ని అడవి మార్గంలో నడిమిగూడెం గ్రామ పంచాయతీ ట్రాక్టర్లో 15 కిలోమీటర్లు గ్రామానికి చేర్చారు. దీంతో సంఘటన చూసిన ప్రతి ఒక్కరికి కంటతడి పెట్టారు. మృతుడికి ముగ్గురు అమ్మాయిలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.



## పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజమౌళి గౌడ్..

**గోదావరిఖని, జనం సాక్షి:**
తామంతా ఒక్కటిగా ఏర్పడి సమస్యలు పరిష్కరించుకోవడానికి సంఘంగా ఏర్పాటు అయ్యామని రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు సిహెచ్ రాజమౌళి గౌడ్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ని రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ సీఐ సిహెచ్ రాజమౌళి గౌడ్ , జాయింట్ సెక్రటరీ గా ఎం.డి తహరుద్దీన్ , రిటైర్డ్ పోలీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలపై, రిటైర్మెంట్ అయిన పోలీసులు అధికారులు వారికీ రావలసిన సర్వీస్ బెనిఫిట్స్ పెండింగ్ లో ఉన్నాయని సిపి గారికి విన్నవించగా సిపి గారు వెంటనే సానుకూలంగా స్పందించి త్వరితగతికన సంబంధిత అధికారులతో మాట్లాడి బిల్స్ క్లియర్ అయ్యేలాగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తమ వినతి విన్న వెంటనే స్పందించిన సిపి గారికి రిటైర్డ్ అధికారులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ అయిన తమకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి సాధన కోసం సంఘటితంగా పోరాటం చేస్తామన్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ సీఐ సిహెచ్ రాజమౌళి గౌడ్ , జాయింట్ సెక్రటరీ గా ఎం.డి తహరుద్దీన్ ఎన్నిక కావడం అభినందించే దగ్గ విషయం అన్నారు.



## 45 కేజీల ఎండు గంజాయి స్వాధీనం

**భద్రాచలం, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో 45.170 కేజీల ఎండు గంజాయిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాలు. శుక్రవారం ఖమ్మం డిసి జనార్దన్ రెడ్డి ఏసి గణేష్ ఆదేశాల మేరకు కూనవరం రోడ్డులోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ బృందం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశా నుంచి రాజస్థాన్ కి కారులో ముఖేష్ మిర్ద, గుజ్జర్ శ్రీరామ అను వ్యక్తులు 45.170%ఖస్త్రం% ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. అలాగే వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, హనుమంతరావు, వెంకట్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆదమరిస్తే చాలు ప్రాణాలుగాల్లో కలిసిపోతాయి

- అత్యంత ప్రమాదకరంగా మారిన కల్వర్టు
- రెల్లింగ్ వాల్ కానీ ప్రమాద సూచికలు గాని లేవు
- ఎన్ని ప్రమాదాలు జరిగినా పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు



**మర్రిగూడ, సెప్టెంబర్ 20, (జనంసాక్షి) :**
మర్రిగూడ మండల కేంద్రం లోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా అత్యంత ప్రమాదకరంగా మారిన కల్వర్టు, రోడ్డు ఎత్తు నిర్మించడం వల్ల కల్వర్టు లోతైన గుంత గామరి ప్రమాదాలకు నిలయంగా మారింది, ఆదమరిస్తే చాలు ప్రాణాలుగాల్లో కలిసిపోతాయి, వాహనదారులు తస్మాత్ జాగ్రత్త ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది, రెల్లింగ్ వాలు గాని ప్రమాద సూచికలు గాని ఏర్పాటు చేయని ఆర్అండ్ బి అధికారులు గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి అయినా పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే ఈ గుంత చుట్టూ రీలింగ్ వాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా రాగమయి

**పెనుబల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ శుక్రవారం పెనుబల్లి మండలంలో వనమహోత్సవ కార్యక్రమం లొ పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలపాడు గ్రామం లొ వశిష్ఠ వెంచర్ లో జరిగిన వన మహోత్సవం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటారు , కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి ఎ ఎం సిచైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,పెనుబల్లి ఎం పి డి ఓ, ఎఫ్ ఆర్ ఓ, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంకాయల పాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి ,పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన యశస్వీ..!

### 147 ఏండ్లలో ఒకేఒక్కడు



అంతర్జాతీయ క్రికెట్‌లో సంచలనంగా మారిన భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. చిన్నవయసులోనూ 'థౌంజడ్‌వాలా'గా రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు టెస్టుల్లో సునీల్ గవాస్కర్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి భారత దిగ్గజ క్రికెటర్లకు సైతం సాధ్యంకాని రికార్డు సృష్టించాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో అలరించే ఈ యంగ్‌స్టర్ తొలి 10 మ్యాచుల్లో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించాడు. తద్వారా 147 ఏండ్ల సుదీర్ఘ ఫార్మాట్ చరిత్రలో ఈ ఘనతకు చేరువైన భారత ఆటగాడిగా నిలిచాడు. చెపాక్ స్టేడియంలో బంగ్లాదేశ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 56, రెండో ఇన్నింగ్స్‌లో 10 రన్స్ చేసిన యశస్వీ ప్రస్తుతం ఖాతాలో 1,094 పరుగులు ఉన్నాయి. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ 978 పరుగులతో రెండో స్థానంలో, వినోద్ కాంబ్లీ 937 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.

### రెండో భారత క్రికెటర్‌గా

ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ సిరీస్‌లో దంచికొట్టిన యశస్వీ టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ధర్మశాల టెస్టులో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో బౌండరీ బాది యశస్వీ ఈ మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి పరుగులు బాదిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ చిచ్చరపిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి రన్స్ కొట్టాడు. 18 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి పరుగులు కొట్టిన ఛతేశ్వర్ పూజారా మూడో స్థానానికి పడిపోయాడు. అంతేకాదు బ్యాటింగ్ యావరేజ్‌లోనూ యశస్వీ రికార్డులు బ్రేక్ చేశాడు.

### సగటులోనూ సూపర్

వినోద్ కాంబ్లీ 83.33 సగటుతో టాప్‌లో నిలవగా.. యశస్వీ 71.43 సగటుతో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ 7 మ్యాచుల్లోనే ఈ మైలురాయికు చేరుకోగా.. యశస్వీ 9 వ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఎవర్టన్ వీకెస్, హెర్బెర్ట్ సట్‌క్లిఫె, జార్జ్ హెడ్లేలు 9 మ్యాచుల్లో వెయ్యి రన్స్ కొట్టారు. అత్యంత చిన్నవయసులోనే టెస్టుల్లో వెయ్యి రన్స్ కొట్టిన యశస్వీ.. మాజీ ఆటగాడు దిలీప్ వెంగ్‌సర్కార్ రికార్డు బ్రేక్ చేశాడు. సచిన్ 19 ఏండ్ల 217 రోజుల్లో వెయ్యి పరుగులు చేసి టాప్‌లో ఉన్నాడు. యశస్వీ 22 ఏండ్ల 70 రోజుల్లో వెయ్యి రన్స్ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. భారత దిగ్గజం కపిల్ దేవ్ 21 ఏండ్ల 27 రోజుల్లో ఈ ఫీట్ సాధించాడు.

# జూలు విదిల్చిన సంజూ

### ఐదేండ్లలో తొలిసారి శతక గర్జన

ఫామ్ లేమితో భారత సీనియర్ జట్టులోకి వస్తూ పోతున్న సంజూ శాంసన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఎట్టకేలకు జూలు విదిల్చాడు. దులీప్ ట్రోఫీలో డకౌట్‌లో నిరాశపరిచిన సంజూ రెండో రౌండ్‌లో దుమ్మురేపాడు. 'ఇండియా డీ' తరఫున అతడు శతకంతో గర్జించాడు. ఇండియా బీ బౌలర్లను ఉతికేసిన శాంసన్ ఐదేండ్ల తర్వాత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మూడంకెల స్కోర్ సాధించాడు. 2019లో బెంగాల్ మీద తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన సంజూ 116 రన్స్ కొట్టాడు. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్‌లో శాంసన్ పెద్దగా రాణించింది లేదు. అలాంటిది ఇప్పుడు దులీప్ ట్రోఫీలో తన మార్క్ ఇన్నింగ్స్ ఆడి ఇండియా డీకి భారీ స్కోర్ అందించాడు. శాంసన్‌తో పాటు ఓపెనర్లు దేవ్‌దత్ పడిక్కల్(50), శ్రీకర్ భరత్(52)లు కూడా దంచడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా డీ 349 పరుగులు చేసింది.



### అభిమన్యు ఈశ్వరన్(103 నాటౌట్)

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇండియా బీ దీటుగా బదులిస్తోంది. కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(103 నాటౌట్) మరోసారి సెంచరీతో చెలరేగాడు. ఓవైపు సహచరులు పెవిలియన్‌కు క్యూ కడుతున్నా అభిమన్యు ఒంటరిపోరాటం చేస్తున్నాడు. ప్రస్తుతం వాషింగ్టన్ సుందర్(34 నాటౌట్)తో కలిసి కీలక భాగస్వామ్యం నిర్మిస్తున్నాడు. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా బీ 161 పరుగులు వెనకబడి ఉంది.

# దేశవాళీ క్రికెట్‌లో పాండ్యా..!



### మళ్లీ ఆ జెర్సీ వేసుకుంటాడా..?

టీ20 వరల్డ్ కప్ హీరో హార్దిక్ పాండ్యా టెస్టుల్లో పునరాగమనంపై కన్నేశాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ స్క్వాడ్‌కు ఎంపికవ్వని పాండ్యా ఇప్పుడు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టాడు. 2018లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడిన అతడు మళ్లీ తెలుపు జెర్సీ వేసుకోవాలనే కసితో ఉన్నాడు. అందులో భాగంగానే ఈ ఆల్‌రౌండర్ బరోడా జట్టు తరఫున దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా అతడు నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేస్తూ కనిపించాడు. 2018లో బరోడాకు ఆడిన పాండ్యా దాదాపు ఐదేండ్ల విరామం తర్వాత మళ్లీ ఆ జట్టుతో కలుస్తాడని సమాచారం. టెస్టు జట్టులోకి రావాలంటే పిట్‌నెస్ నిరూపించుకోవాలి. అందుకని దేశవాళీలో కొన్ని మ్యాచ్‌లు ఆడాల్సిందేనని ఈ ఏడాది బీసీసీఐ అల్టిమేటం జారీ చేసిన విషయం తెలిసిందే. అందుకనే పాండ్యా టెస్టు జట్టులో చోటు కోసం దేశవాళీ క్రికెట్‌ను నమ్ముకున్నాడు. ఫస్ట్ క్లాస్ సీజన్ 2024-25లో హార్దిక్ మళ్లీ బరోడాకు ఆడే అవకాశముంది. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ముగిశాక టీమిండియా స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడనుంది. అనంతరం నవంబర్‌లో బోర్డర్గ-వాస్కర్ ట్రోఫీకోసం రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఆస్ట్రేలియా వెళ్లనుంది. అక్కడ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆసీస్‌తో టీమిండియా తలపడనుంది. ఈ రెండు సిరీస్‌లకు అందుబాటులో ఉండడం కోసం పాండ్యా బరోడా తరఫున దేశవాళీ మ్యాచ్‌లు ఆడాలని నిర్ణయించుకున్నాడు. అయితే.. రంజీ సీజన్ ఆరంభానికి ఇంకో నెల మాత్రమే ఉంది. అక్టోబర్ 11న మొదలయ్యే తొలి పోరులోనే డిఫెండింగ్ చాంపియన్ ముంబైతో బరోడా తలపడనుంది. ఆ తర్వాత ఐదు రోజులకే న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఉంది. సో.. పాండ్యా అద్భుతంగా రాణిస్తే తప్పు జాతీయ జట్టులోకి రావడం కష్టం.

### పాండ్యా, నటాషా స్టాంకోవిక్

టీ20 వరల్డ్ కప్ విజేతగా భారత్‌కు వచ్చిన పాండ్యా భార్య నటాషా స్టాంకోవిక్‌కు విడాకులు ఇచ్చేశాడు. నాలుగేండ్ల తమ వివాహ బంధం ముగిసిందంటూ భావోద్వేగ సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. ఈ జంటకు 'అగస్త్య' అనే కుమరుడు ఉన్నాడు. 'మేము విడిపోయినా కూడా తల్లిదండ్రులుగా అతడికి ప్రేమ పంచుతామ'ని పాండ్యా తెలిపాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు

భారత జట్టు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరో మైలురాయికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌పై నాలుగు వికెట్లతో చెలరేగిన ఈ స్పీడ్‌స్టర్ అంతర్జాతీయంగా 400 వికెట్ల క్లబ్‌లో చేరాడు. తద్వారా ఈ ఫీట్ సాధించిన ఆరో భారత పేసర్‌గా, మొత్తంగా పదో బౌలర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. మూడు ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్‌గా ఎదిగిన ఈ యార్కర్ కింగ్ 227 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సొంతం చేసుకున్నాడు. అతడు 21.01 సగటుతో 401 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా కంటే ముందు పేసర్లు కపిల్ దేవ్, జవగల్ శ్రీనాథ్, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ, మహమ్మద్ షమీలు నాలుగ్గొందల క్లబ్‌లో చేరారు. ప్రస్తుతం భారత్ తరఫున అత్యధిక వికెట్ల వీరుడు ఎవరంటే.. అనిల్ కుంబ్లే. లెజెండరీ స్పిన్నర్ అయిన కుంబ్లే మూడు ఫార్మాట్లలో 953 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. చెపాక్ టెస్టులో శతకంతో మెరిసిన అశ్విన్ 744 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.



### బుమ్రాకు సహచరుల అభినందన

చెపాక్ టెస్టు బుమ్రాకు 196వ అంతర్జాతీయ మ్యాచ్. రెండో రోజు తొలి సెషన్‌లో తన పేస్ పవర్ చూపించిన బుమ్రా బంగ్లా బ్యాటర్లను వణికించాడు. నాలుగు కీలక వికెట్లతో చెలరేగి భారత్‌కు భారీ ఆధిక్యం అందించాడు. అంతర్జాతీయ కెరీర్ చూసుకుంటే.. 37 టెస్టులు ఆడిన బుమబ్రా 163 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. పదిసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన అతడు 6/27తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. ఇక 89 వన్డేల్లో బుమ్రా 149 వికెట్లు తీశాడు. అత్యుత్తమ ప్రదర్శన 6/19. పొట్టి ఫార్మాట్‌లో విజయవంతమైన బుమ్రా 70 మ్యాచుల్లో 89 వికెట్లు పడగొట్టాడు.

### వికెట్ల వీరులు వీళ్లే

| | | | |
|---|---|---|---|
| 1. | అనిల్ కుంబ్లే | 953 వికెట్లు, | 499 ఇన్నింగ్స్‌లు |
| 2. | అశ్విన్ | 744 వికెట్లు, | 369 ఇన్నింగ్స్‌లు |
| 3. | హర్భజన్ సింగ్ | 707 వికెట్లు, | 442 ఇన్నింగ్స్‌లు |
| 4. | కపిల్ దేవ్ | 687 వికెట్లు, | 448 ఇన్నింగ్స్‌లు |
| 5. | జహీర్ ఖాన్ | 597 వికెట్లు, | 373 ఇన్నింగ్స్‌లు |
| 6. | రవీంద్ర జడేజా | 570 వికెట్లు, | 397 ఇన్నింగ్స్‌లు |
| 7. | జవగల్ శ్రీనాథ్ | 551 వికెట్లు, | 348 ఇన్నింగ్స్‌లు |
| 8. | మహహ్మద్ షమీ | 448 వికెట్లు, | 188 మ్యాచ్‌లు |
| 9. | ఇషాంత్ శర్మ | 434 వికెట్లు, | 280 ఇన్నింగ్స్‌లు |
| 10. | జస్ప్రీత్ బుమ్రా | 401 వికెట్లు, | 227 ఇన్నింగ్స్‌లు |

# మన ఊరు..మన బడి పనులు భేష్



### ఏడిఎం షణ్ముఖ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో మన ఊరు మన బడి పనులు భేషుగ్గా ఉన్నాయని నాబార్డ్ నేషనల్ బ్యాంక్,అగ్రికల్చర్ రూరల్ డెవలప్ మెంట్ ఏ డిఎం షణ్ముఖ చారి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని మన ఊరి మనబడి అభివృద్ధి పనులకు సంబంధించిన అదనపు గదుల ఈ ఎఫ్ పి ,ప్యానల్ సోలార్ పనులను తనిఖీ చేశారు. దామరగిద్ద, నారాయణపేట మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగలమడక ,ప్రాథమిక పాఠశాల, మొగలమడక యుపిఎస్, నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల,కంసాన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాజాపూర్ పాఠశాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి అభివృద్ధి పనులను సంతృప్తిగా ఉన్నాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్ 2024 25లో ప్రవేశం పెట్టబడింది ఎన్పిఎస్ వాత్సల్య అనేది పిల్లల తరఫున తల్లిదండ్రుల రక్షకుల దీర్ఘకాలిక పెట్టుబడుల జాతీయ పెన్షన్ సిస్టం జాతీయ నేషనల్ పెన్షన్ స్కీమ్ వాత్సల్య ద్వారా విద్యార్థులు నమోదు చేసుకోవాలని సంవత్సరంలో వెయ్యి రూపాయలు కట్టినచో 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, డీఎస్ఓ భాను ప్రకాష్, డిఈ రాము, ఏఈ రఘునందన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలతో పట్టణాల పరిశుభ్రత..!



### పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ (జనంసాక్షి):**

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలతో పట్టణాల పరిశుభ్రత సాధ్యమని పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 18 వ,7 వ వార్డులలో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వార్డు ప్రజలతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఇంటిలోని చెత్తను తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని తెలిపారు. ప్లాస్టిక్ ను వాడకూడదని, ప్లాస్టిక్ వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలియజేశారు, పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని, తడి చెత్త తో ఎరువు తయారు చేసుకొని మొక్కలకు వాడుకోవాలని సూచించారు. అనంతరం 7వ వార్డులోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్లో విద్యార్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి విద్యార్థులతో మాట్లాడుతూ చెత్త నుండి నూతన వస్తువులు తయారు చేయాలని, చెత్త విభజనపై మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. స్కూల్ ఆవరణలో రెండు గంటల పాటు శ్రమదాన కార్యక్రమము చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, మిరియాల రమేష్, బాల ఎల్లం, వన మహోత్సవ సూపర్వైజర్ శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు ప్రసాద్,శివకుమార్, సాంబ రాజు,బసిల్ ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్, సూపర్వైజర్ నవీన్, వార్డ్ ఆర్పిలు జగదీశ్వరి, పద్మ,వార్డ్ ప్రజలు, విద్యార్థులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధి భవన్‌లో పెబ్బేరు కాంగ్రెస్

**పెబ్బేరు సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

నూతన రాష్ట్ర తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక కావడంతో అభినందనల వెల్లులతో శుక్రవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ కమిటీ గాంధీభవన్ కు చేరుకున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉండాలంటే నాయకత్వం బలంగా ఉండాలని అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్,మండల అధ్యక్షులు వెంకటేష్ సాగర్ సురేందర్ గౌడ్ సత్యం, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,రాము,బీచుపల్లి గౌడ్, సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు ఆపద వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**శివ్వంపేట సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**

కార్యకర్తలకు ఆపద వస్తే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివంపేటకు చెందిన కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు, పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ల ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారందరికీ రాజిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సద్దాం, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, శేఖర్, హనుమంత్, నరేష్, నిఖిల్, యాదగిరి, వెంకటేష్, నితీన్, రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, మండల నాయకులు వారాల గణేష్, ప్రభు లింగం, రాజు, శీను, శోభన్, మల్లేష్ యాదవ్, నాగభూషణం, పెద్దకోళ్ల విక్రం తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసిల్దార్ సస్పెన్షన్



**రేగోడ్ సెప్టెంబర్(జనంసాక్షి)**

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రేగోడ్ తహసీల్దార్ పై వేటుపడింది. తన విధులను సక్రమంగా నిర్వర్తించకపోగా ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించని కారణంగా రేగోడ్ తహసీల్దార్ బాలలక్ష్మీని కలెక్టర్ సస్పెండ్ చేశారు. మెదక్ ఆర్డీవో రమాదేవి గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో తహసీల్దార్ అందుబాటులో లేరు. ఈ విషయం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డీవో అదే సమయంలో కార్యాలయానికి వచ్చిన రైతులు, లబ్ధిదారులతో మాట్లాడి జిల్లా కలెక్టర్‌కు తగు వివరాలతో నివేదిక సమర్పించడం జరిగింది. ఈ మేరకు మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఇక్కడి తహసీల్దార్ బాల లక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దార్ సస్పెన్షన్ విషయం మండలంలో చర్చనీయాంశం కాగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పాత తహసీల్దార్ సస్పెన్షన్ కు గురైన వెంటనే నూతన తహసీల్దార్ ను నియమిస్తూ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. మెదక్ లో పని చేస్తున్న నరేష్‌ను రేగోడ్ తహసీల్దార్‌గా నియమించగా ఆయన శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేయని సూపర్వైజర్లకు షోకాస్ నోటీసులు జారీ చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**గండీడ్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**



అంగన్వాడి కేంద్రాలను సరిగా పర్యవేక్షణ చేయనందుకుగాను సంబంధిత సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ గండీడ్ మండలం వెన్నాచేడ్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో కేవలం 6 మంది పిల్లలే ఉండడం, వారికి సైతం తగినంతగా పౌష్టికాహారం లేకపోవడాన్ని గమనించారు. అంగన్వాడిలోని పిల్లలతో కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాన్ని సొంత భవనంలో ఎందుకు నిర్వహిస్తున్నారని అంగన్వాడి టీచర్‌ను కలెక్టర్ ప్రశ్నించారు. కాగా ప్రభుత్వం నుండి అంగన్వాడి కేంద్రాల రెంటు సకాలంలో రానందున సొంత భవనంలో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సూపర్వైజర్లు సరిగా పర్యవేక్షించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సూపర్వైజర్లపై చర్య తీసుకోవాలని, షోకాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అందుకు ముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి నీటి గుంతలలో దోమలు పెరగకుండా తయారు చేసిన ఆయిల్ బాల్స్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డించే పప్పు సరిగా లేకపోవడం గమనించి భోజనాన్ని నాణ్యతగా వడ్డించాలని ఆదేశించారు. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను ఎంపీ ఓ , గ్రామ కార్యదర్శి సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెన్నచెడు, సల్కర్ పేట ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉప కేంద్రాలకు వచ్చే అవుట్ పేషెంట్ల వివరాలు, ఫ్రైడే డ్రై డే నిర్వహణ, సీజనల్ వ్యాధులతో పరీక్షలకై వచ్చే వారి వివరాలను ,మందులు, రిజిస్టర్ల నిర్వహణ తదితరాంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు అందుకున్న శుభశ్రీ




కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) : తెలంగాణలోని కరీంనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థి శుభశ్రీ సాహు, విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విభాగం, భారత ప్రభుత్వ జాతీయ ఆవిష్కరణ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 11వ జాతీయ స్థాయి ప్రదర్శన ప్రాజెక్టు పోటీ 2024 లో ప్రతిష్టాత్మక ఇన్స్పైర్ మనక్ జాతీయ అవార్డును గెలుచుకున్నారు. ఈ జాతీయ ప్రాజెక్టు పోటీ సెప్టెంబర్ 17 నుండి 19, 2024 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో నిర్వహించబడింది. సెప్టెంబర్ 19, 2024న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన అవార్డు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్స్పైర్ మనక్ అవార్డు హెడ్, సీనియర్ శాస్త్రవేత్త నమితా గుప్తా, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ చైర్మన్ అభయ సహస్రబుద్ధే, విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విభాగం సెక్రటరీ అభర్ కరందికర్, ఎన్ ఐ ఎఫ్ డైరెక్టర్ అరవింద్ రానడే హాజరై విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 350 మంది విద్యార్థులు ఈ జాతీయస్థాయి ప్రదర్శనలో పాల్గొనగా, 31 మంది విద్యార్థులు మాత్రమే జాతీయ సైన్స్ ప్రదర్శన విజేతలుగా సన్మానించబడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును పొందిన ఏకైక విద్యార్థి శుభశ్రీ మాత్రమే అని జాతీయ విజేతగా నిలిచిన శుభశ్రీ జనవరి 2025లో రాష్ట్రపతి భవన్‌లోని ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెనర్‌షిప్ ఫెస్టివల్‌లో పాల్గొని తన ఆవిష్కరణను రాష్ట్రపతికి ప్రదర్శిస్తారు. అలాగే శుభశ్రీ ఏప్రిల్ 2025లో సాకురా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కింద జపాన్ పర్యటనకు వెళ్లే అవకాశం ఉందని ఈ ప్రాజెక్టు తమ ఉత్పత్తులకు పేటెంట్ హక్కులు పొందే అవకాశం కూడా ఉందన్నారు. శుభశ్రీ తన గైడ్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శనంలో మొదట జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ అవార్డు సైన్స్ ప్రదర్శనలో తన 'మల్టీ ఫంక్షనల్ ఎకో ఫ్రెండ్లీ అగ్రో మెషిన్' అనే ఆవిష్కరణను ప్రదర్శించింది. అక్కడి నుండి రాష్ట్ర స్థాయికి, ఆ తర్వాత జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎదిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం నుండి శుభశ్రీ ప్రాజెక్టుతో సహా కేవలం 26 ప్రాజెక్టులు జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డు ప్రదర్శనలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయని తెలిపారు. శుభశ్రీ తన ఆవిష్కరణకు తన పేరు మీద అనేక గొప్ప విజయాలు సాధించింది. శాస్త్రీయ ఆవిష్కరణకు ఆమె చేసిన కృషికి ఆమె తెలంగాణ గవర్నర్ నుండి యంగ్ అచీవర్ అవార్డు 2023తో సన్మానించబడ్డారు. ఆమె వివో - ఇగ్నైట్ అవార్డు 2023, ఓఎల్ ఎల్ - స్కిల్ టైటాన్ 2023 విజేతగా శుభశ్రీ కేవీఆర్‌ఎస్ సొసైటీ నుండి 2023 విద్యా సంవత్సరానికి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డును అందుకున్నారు. ఆమె న్యూఢిల్లీలోని సిబిఎస్ ఈ నేషనల్ స్కిల్ ఎక్స్‌పోలో పాల్గొని, సిబిఎస్ ఈ నేషనల్ సైన్స్ ఎక్స్‌పో 2023 విజేతగా గౌరవించబడ్డారు. న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ 2023 చే నిర్వహించబడిన నేషనల్ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శనీ లో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాతీయస్థాయిలలో ఎన్నో గొప్ప అవార్డులను గెలుపొందిన శుభశ్రీ ని, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహుని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'అల్ఫోర్స్' నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక యూనివర్సల్ ఐకాన్ ఆచీవర్ అవార్డ్ 2024



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం ముఖ్యమైనదని, ఖ్యాతి గడించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వారికి ప్రతిష్టాత్మక యూనివర్శల్ ఐకాన్ ఆచీవర్ ఆవార్డ్ 2024 రావడం పట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా అల్ఫోర్స్ తెలంగాణ విధ్యారంగంలో అనేక పెనుమార్పులు తీసుకరావడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా చేసింది అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని విద్యనందిస్తూ అగ్రగామిగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. చక్కటి ప్రణాళికలతో విద్యనందిస్తున్నందుకు యు.ఎ.ఇ.కి చెందిన జెనటిక్స్ అల్టిమా వారు అల్ఫోర్స్ అవలంబిస్తున్న విద్యా విధానాలకు వారు యూనివర్శల్ ఐకాన్ ఆచీవర్ ఆవార్డ్ 2024 ని ప్రకటించి ప్రతినిధి ద్వారా పంపించారని తెలిపారు. ఈ ఆవార్డు రావడానికి కృషి చేసిన పరిపాలన విభాగం వారికి, ప్రిన్సిపాల్స్ కు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అల్ఫోర్స్ చైర్మన్ కు అవార్డు రావడం పట్ల విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# చిరంజీవికి అక్కినేని అవార్డు

- అక్కినేని శతజయంతి వేడుకల్లో నాగార్జున ప్రకటన




హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : 2024గానూ ఏయన్నార్ జాతీయ అవార్డును చిరంజీవికి ఇవ్వనున్నట్టు నటుడు నాగార్జున ప్రకటించారు. అక్టోబరు 28న పురస్కారం ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఆ వేడుకకు బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకుని ఆర్కే సినీ ప్లెక్స్‌లో నిర్వహించిన వేడుకలో నాగార్జున మాట్లాడారు. ఏయన్నార్ నవ్వుతూ తమకు జీవిత పాఠాలు నేర్పించారన్నారు. ఈ వేడుకలో అక్కినేని కుటుంబ సభ్యులు, దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. 'నాన్న పేరు తలచుకుంటే మాకు చిరునవ్వు వస్తుంది. ఆయన నటించిన చిత్రాలు మళ్లీ మీ ముందుకొస్తున్నాయి. నవంబరులో నిర్వహించనున్న 'ఇఫి' వేడుకలో నాన్న సినీ ప్రయాణంపై వీడియో ప్రదర్శించనున్నారు. నాన్నతో పాటు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీతలు రాజ్ కపూర్ తదితరులపైనా స్పెషల్ వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. చాలామంది అభిమానులు రక్తదానం చేయడం, ఆశ్రమాల్లో వృద్ధులకు భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉంది. మీ ఆదరణ ఎప్పటికీ మర్చిపోలేనిది. అవార్డు ఇవ్వనున్నామని చిరంజీవికి చెప్పగానే ఆయన ఎమోషనల్ అయ్యారు. దీనికంటే పెద్ద అవార్డు లేదన్నారని పేర్కొన్నారు. అక్కినేని, తమ కుటుంబాలు వేరు కాదని రాఘవేంద్రరావు అన్నారు. హైదరాబాద్‌కు తలమానికమైన అన్నపూర్ణ స్టూడియోస్‌ను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఏయన్నార్ ఉపాధినిచ్చారంటూ కొనియాడారు. నాగేశ్వరరావు- నాగార్జున కలిసి పనిచేయడం అదృష్టమంటూ.. 'శ్రీరామదాసు'లో తండ్రీకొడుకులు ఒకరికొకరు నమస్కారం చేసుకునే సన్నివేశం వెనుక అంతరార్థం వివరించారు. విద్యార్థి దశ నుంచే తాను ఏయన్నార్ అభిమానని మురళీ మోహన్ చెప్పారు. నాగేశ్వరరావు- సావిత్రి కలిసి నటించిన సినిమాలను ఫస్ట్ డే ఫస్ట్ షోతోపాటు నాలుగైదు సార్లయినా చూసేవాడినని నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. అక్కినేని ఆటోగ్రాఫ్ తీసుకోగలనా అని అనుకున్నానని, అలాంటిది తనకు ఆయనతో కలిసి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ఏయన్నార్ శత జయంతిని పురస్కరించుకుని తపాలా శాఖ స్టాంప్ విడుదల చేసింది. వేడుకలో చీఫ్ పోస్ట్ మాస్టర్ ఇన్ జనరల్ డా. పీవీయస్ రెడ్డి ఆవిష్కరించారు.

# ధ్యానం జీవితానికి దిశను చూపుతుంది

- యువత కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలి
- కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక శాఖ మంత్రి, మన్‌సుఖ్ మాండవీయ
- కన్హ శాంతి వనంలో రైజింగ్ విత్ కైండ్ నెస్ యూత్ సమ్మిట్ను ప్రారంభించిన మంత్రి
- రామచంద్ర మిషన్ సేవలు ప్రశంసనీయం




నందిగామ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : ధ్యానం జీవితానికి దిశను చూపుతుందని మనసుకు స్థిరత్వాన్ని ఇస్తూ మనమే ఎదిగేలా నిలబెడుతుందని కేంద్ర యువజన వ్యవహారాల క్రీడలు కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవ్య అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో కామన్వెల్త్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్స్ టు కంబార్ట్ డెజార్టిఫికేషన్ ( యుఎన్ సిసి డి ) తెలంగాణ ప్రభుత్వం ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ), ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసర్చ్ ( ఐ కార్ ) సహకారంతో ఏర్పాటు చేసిన రైజింగ్ విత్ పేరుతో అంతర్జాతీయ యూత్ సెమినార్ను మంత్రి మన్ సుక్ మాండవియా రామచంద్ర మిషన్ అధ్యక్షుడు ధ్యాన గురు కమలేజీ పటేల్ ఆయా శాఖల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ముందు మనసు నిర్మలంగా ఉంచుకోవాలని అన్నారు ధ్యానం ద్వారా మనసు శరీరం నిర్మాలంగా తయారవుతుందని తద్వారా మనము చేరుకోవాల్సిన గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చు అన్నారు జీవితంలో విజయం సాధించడానికి పెద్దవారు చిన్నవారు అనే తేడా ఉండదని కష్టపడడం వల్లే సాధ్యమవుతుందన్నారు మీరు ఏమైనా సాధించాలన్నప్పుడు గతంలో విజయవంతమైన వ్యక్తుల జీవితాలను అధ్యయనం చేయాలని వారి స్ఫూర్తి మనకు ప్రేరణ ఇస్తుందన్నారు నిబద్ధత అంకితభావంతో ముందుకెళ్తే సఫలత విజయం సాధిస్తారన్నారు



ప్రపంచంలో భారతదేశం మాత్రమే 9 నెలల్లోనే కరోనా వ్యాక్సిన్ ను కనుగొన్నారని అదే దేశ వైద్య పరిశోధనకుల గొప్పతనం అన్నారు ఆధునిక శాస్త్రం సైతం అంతర్గత ఆరోగ్యం బహుళ స్థాయిలో వైద్యం మరియు చికిత్స విధానం ఎలా ఉందో అర్థం చేసుకోవడం ప్రారంభించిందన్నారు భారత ప్రభుత్వం వికసిద్భారత్ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు ప్రజల ఆరోగ్యం మానసిక భౌతిక బావోద్వేగ మరియు ఆధ్యాత్మిక అంశాలను ప్రజలకు బోధించడంలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ దేస్ సంస్థ సేవలు చేయమని అన్నారు ప్రజలు అంతర్గత విషయాలపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో తెలుసుకోవాలన్నారు ఈ సందర్భంగా జూన్ యాప్ ద్వారా బ్యాడ్మింటన్ క్రీడాకారుని పీవీ సింధు మాట్లాడుతూ ధ్యానం ద్వారా తాను ఏకగ్రతను పెంచుకున్నానని తెలిపారు క్రీడలపై భారత ప్రభుత్వం దృష్టి సారించిందని మనం ప్రభుత్వంతో కలిసి ముందుకెళ్లాలని తన సందేశాన్ని ఇచ్చారు మంత్రి ఇతర ప్రముఖులు యువకులు గురించి తో కలిసి ధ్యానం మందిరంలో 15 నిమిషాల పాటు ధ్యానం చేశారు అనంతరం కన్హ శాంతి వనంలో గురూజీ కమలేష్ పటేల్తో కలిసి కేంద్రమంత్రి మన్ సుక్ మాండవ్య మొక్కలు నాటారు ఆర్ట్ ఫుల్ నెస్ సహకారంతో యూత్ సమీటును నిర్వహించనున్నట్టు యూత్ సమ్మెలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 10000 మంది పరోక్షంగా 10,000 మంది పాల్గొన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు

- బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : తిరుమల శ్రీవారి లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు జరపాలని.. నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై మాధవి లత స్పందించారు. ఆమె శుక్రవారం మాట్లాడారు. తిరుపతి ప్రసాదం విషయంలో ఇలా జరగడంపై భావోద్వేగానికి గురయ్యారు. త్వరలో సీఎం చంద్రబాబును కలిసి మాట్లాడతానని ఆమె స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా హిందూ సమాజమంతా కదిలి రావాలని కోరారు. చంద్రబాబు హయాంలో ఈ విషయం బయట పడటం అభినందనీయం. పార్టీలు ఏవైనా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం కావడం అనేది గుండె తరుక్కుపోయేలా చేసింది. దీన్ని ఉద్యమంలా తీసుకొని హైందవ ధర్మాన్ని కాపాడటానికి టీటీడీని సందర్శిస్తాం. చంద్రబాబుకు త్వరలో నేను వ్యక్తిగతంగా లేఖ రాస్తా. అవకాశం ఉంటే ప్రధాని మోదీని, అమిత్ షాను కలిసి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరతా. ఇది రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడే అంశం కాదని మాధవిలత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కామెంట్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. తిరుపతికి సంబంధించిన ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఈ వ్యవహారంపై జాతీయ, అంతర్జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. సీఎం జగన్ సర్కార్ నిర్లక్ష్యం, కావాలని చేసిన కుట్రే తిరుపతి లడ్డూలు అపవిత్రమవడానికి కారణమయ్యాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే అధికార పార్టీ సహా.. వైసీపీ మినహా ఇతర పక్షాలన్నీ జగన్‌పై దుమ్మెత్తిపోస్తున్నాయి. తిరుమల కొండపై అన్యమత ప్రార్థనలు జరుగుతున్నట్లు టీడీపీ నేతలు ఎప్పటి నుంచో గగ్గోలు పెడుతున్నారు. తాజాగా వైసీపీ పాల్పడిన దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తుండటంతో ఆ పార్టీ నేతలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లారు.

## లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై
# సుప్రీం సుమోటోగా విచారించాలి

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్



న్యూఢిల్లీ, సెప్టెంబర్20 (జనంసాక్షి) : గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకు వాడే నెయ్యిలో జంతువుల నూనె వాడారంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. దీనికి సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్‌ను కూడా టీడీపీ వర్గాలు మీడియాకు రిలీజ్ చేశాయి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు సుమోటాగా విచారణ చేపట్టాలని సీపీఐ సీనియర్ నేత నారాయణ కోరారు. విచారణలో నిజానిజాలను నిగ్గుతేల్చాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు నిజమే అన్నారు. అసలు, ఊరూపేరు లేని కంపెనీలకు తిరుమలకు సంబంధించి నెయ్యి టెండర్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... టీటీడీ లడ్డు ప్రసాదం కల్తీ అనేది అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందన్నారు. ధర్మారెడ్డి అనే వాడు చాలా దుర్మార్గుడని వ్యాఖ్యలు చేశారు. ధర్మారెడ్డి ఐడీఎస్ అధికారి అయినప్పటికీ వైసీపీకి అనుకూలంగా పని చేశారని ఆరోపించారు. ఆయన టీటీడీ ఈవో అయినా కూడా.. వైసీపీ నేతగా వ్యవహరించారన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాదదిమంది భక్తుల సమస్య అని చెప్పుకొచ్చారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ చేయాలని.. కల్తీ నిజమా కాదో తేల్చాలన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో వీలైనంత త్వరగా విచారణ జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల మంది రోజు టీటీడీకి వచ్చి లడ్డూ కొనుగోలు చేస్తారని అన్నారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి పబ్లిక్ సెక్టర్‌లో ఉన్న డైరీకి ఇవ్వాలని.. ఊరు, పేర్లు లేని కంపెనీలకు ఇవ్వొద్దని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు.

# మీ పైనే భారతీయ పోలీసింగ్ ఆధారపడివుంది

- సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారింది
- ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలి
- ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిత్యానందరాయ్



హైదరాబాద్, సెప్టెంబర్20 (జనంసాక్షి) : భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని యువ ఐపిఎస్‌లతో కేంద్రమంత్రి నిత్యానందరాయ్ అన్నారు. సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిందని కేంద్ర మంత్రి అన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీతో అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ను కట్టడి చేయడానికి కృషి చేయాలన్నారు. సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ద్వారా కేసులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ పోలీస్ అకాడమిలో 76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ కార్యక్రమానికి కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐపీఎస్‌ల గౌరవందనాన్ని కేంద్రమంత్రి స్వీకరించారు. అనంతరం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఐపీఎస్ లకు అభినందనలు తెలియజేశారు. కఠిన శిక్షణ పూర్తి చేసుకుని... దేశ సేవ చేయడానికి వెళ్తున్న ఐపీఎస్‌లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ పోలీసింగ్ భవిష్యత్ మీ పైన ఆధారపడి ఉందని అన్నారు. నేరస్తులను పట్టుకొని వారికి తొందరగా శిక్షలు పడేలా చూడాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కోవిడ్ టైమ్ లో పోలీసుల సేవ గొప్పది అని కొనియాడారు. భారత పోలీస్ సేవను అత్యున్నత స్థానంలో నిలబెడతారనే నమ్మకముంది అని కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు. కాగా.. నేషనల్ పోలీస్ అకాడమిలో 76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పెరేడ్ ఘనంగా జరిగింది. పోలీస్ అకాడమీ నుంచి 188 మంది ట్రైనీ ఐపీఎస్ లు పాస్ అవుతున్నారు. వీరిలో 54 మంది మహిళా ఐపీఎస్‌లు ఉన్నారు. ఏపీకి నలుగురు ట్రైనీ ఐపీఎస్‌లు, తెలంగాణకు నలుగురు ట్రైనీ ఐపీఎస్‌లను కేటాయించడం జరిగింది. కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

# లడ్డూ తయారీ వార్తలు కలచి వేసాయి

- నిజానిజాలు నిగ్గు తేల్చాలని సిఎం చంద్రబాబును కోరా
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) : తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ విషయంలో వస్తున్న వార్తలు తనను ఎంతగానో కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడినట్టు వెంకయ్యనాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు. తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు. ఆ స్వామి ప్రసాదం ప్రతి భక్తుడు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తారు. వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని పంచటం మన పెద్దల నుంచి ఆచారంగా వస్తోంది. ఇంతటి ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం. అలాంటి పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైనా క్షమార్హం కాదు. నిజా నిజాలు నిగ్గుతేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రికి సూచించా. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరా. అందుకు ఆయన సమ్మతించారని వెంకయ్య నాయడు ట్వీట్ చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370